# తొలివార్త

తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A0357

ప్రజా గళం మా కలం.....

www.tolivaartha.com

www.epaper.tolivaartha.com



Best Deal
HEALTH & WEALTH
"అవకాశాలను సృష్టించడం, ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడం."
We create opportunities | 9640707117 (What's up only)



ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ సంపుటి : 02 సంచిక : 158 మంగళవారం 13 - 10 - 2026 వెల : 4/- పేజీలు : 08

Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial


## రాహుల్‌గాంధీ చేపట్టిన ఉద్యమమే దేశాన్ని కాపాడబోతుంది

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- జ్ఞానేశ్‌కుమార్ గోబ్యాక్ ఉద్యమమే దేశాన్ని కాపాడబోతుంది
- వచ్చే ఎన్నికల్లో ఓటమి ఖాయమనే అంచనాతో వ్యతిరేకుల ఓట్లను బీజేపీ తొలగించే కుట్రలు చేస్తోందని రేవంత్ విమర్శించారు
- సీఈసీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు



**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 12 :** అధికారాన్ని పదిలం చేసుకొనేందుకు ఈడీ, ఐటీ అనేక అస్త్రాలు ప్రయోగించిన బీజేపీ, ఇప్పుడు ఎస్?ఐఆర్ అనే ఆయుధాన్ని ప్రయోగించిందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. రాహుల్‌గాంధీ చేపట్టిన జ్ఞానేశ్‌కుమార్ గోబ్యాక్ ఉద్యమమే దేశాన్ని కాపాడబోతుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటమి ఖాయమనే అంచనాతో వ్యతిరేకుల ఓట్లను బీజేపీ తొలగించే కుట్రలు చేస్తోందని విమర్శించారు. సీఈసీ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో తలపెట్టిన ధర్నా కోసం దిల్లీ చేరుకున్న రేవంత్ రెడ్డి ఎస్?ఐఆర్ ప్రక్రియపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఆనాడు కాంగ్రెస్ పార్టీ ఓటు హక్కు కల్పించేందుకు ఎస్?ఐఆర్ తీసుకువస్తే, ఇప్పుడు ఓట్లను దూరం చేసేందుకు ఈ ప్రక్రియ చేపడుతున్నారని ఆరోపించారు.ఆనాడు సైమన్ గో బ్యాక్ ఉద్యమం దేశవ్యాప్తంగా ఉద్ధృతంగా సాగిందన్న రేవంత్ రెడ్డి అంబేద్కర్ ప్రపంచమంతా తిరిగి ఎన్నో రాజ్యాంగాలను అధ్యయనం చేశారని గుర్తు చేశారు. ఎంతో అధ్యయనం చేసి ఓటుహక్కును మన రాజ్యాంగంలో చేర్చారని, పాలకుడు రాచరికం, వంశపారంపర్యంగా - మిగతా 2 లో

## ప్రజల దాహం కంటే బీర్లే ముఖ్యమా?



- ప్రభుత్వంపై హరీశ్ రావు ఫైర్
- సింగూరు ప్రాజెక్టు నీటిని మళ్లిస్తున్నారని హరీశ్ రావు ఆరోపణ
- రాష్ట్రంలో కరెంట్ కోతలకు ప్రభుత్వ వైఫల్యమే కారణమన్న మాజీ మంత్రి
- కోట్ల మంది తాగునీటి అవసరాలను పట్టించుకోవడం లేదని విమర్శ

**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 12 :** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత,హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శలు - మిగతా 2 లో

## ఈడీ, సీబీఐ సరిపోక ఈసీని వాడుకుంటున్నారు



- కేంద్రంపై రేవంత్ రెడ్డి ఫైర్
- కేంద్ర ప్రభుత్వం ఈసీని దుర్వినియోగం చేస్తోందన్న సీఎం రేవంత్
- ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ పేరుతో బీజేపీ వ్యతిరేకుల ఓట్ల తొలగిస్తున్నారని ఆరోపణ
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు

**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 12 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈడీ, సీబీఐ, ఐటీ సంస్థలు సరిపోవన్నట్లుగా ఇప్పుడు మోదీ సర్కార్ - మిగతా 2 లో

## 'NO' అని రిప్లై ఇచ్చినందుకే ఒకరి బ్యాంక్ ఖాతా నిలువునా ఖాళీ అయిపోయింది!

- హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్
- వాట్సాప్‌లో 'NO' అని రిప్లై ఇస్తే బ్యాంక్ ఖాతా ఖాళీ
- ఇది సైబర్ నేరగాళ్ల సరికొత్త ఆటో ఎగ్జిక్యూషన్ ఫైల్ అటాక్
- ఓటీపీ, లింకులు లేకుండానే జరుగుతున్న మోసం
- గుర్తుతెలియని నంబర్లను బ్లాక్ చేయాలని సూచించిన సజ్జనార్
- మోసపోతే 1930కి కాల్ చేయాలని విజ్ఞప్తి



**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 12 :** ఓటీపీ చెప్పాల్సిన పనిలేదు, అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయక్కర్లేదు.. కేవలం 'NO' అని రెండక్షరాల సమాధానం ఇస్తే చాలు.. మీ బ్యాంక్ ఖాతాలోని సొమ్ము క్షణాల్లో మాయం! సాంకేతికతను వాడుకుని సైబర్ నేరగాళ్లు పన్నిన ఈ సరికొత్త పన్నాగం ఇప్పుడు పెను సవాలుగా మారింది. 'ఆటో ఎగ్జిక్యూషన్ ఫైల్ అటాక్'గా పిలుస్తున్న ఈ ప్రమాదకరమైన మోసంపై ప్రజలు అత్యంత అప్రమత్తంగా - మిగతా 2 లో

## నిరసన స్థలంగా జంతర్ మంతర్ తొలగింపు



- స్థలాన్ని మార్చగలరేమో కానీ ప్రజాగ్రహాన్ని మార్చలేరన్న కాంగ్రెస్
- ఢిల్లీలోని జంతర్ మంతర్‌ను నిరసన స్థలం జాబితా నుంచి తొలగింపు
- ప్రభుత్వ నిర్ణయంపై తీవ్రంగా స్పందించిన కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు
- స్థలం మార్చగలరేమో కానీ, ప్రజల ఆగ్రహాన్ని చల్లార్చలేరని వ్యాఖ్య
- ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, గొంతు నొక్కే ప్రయత్నమని ఆరోపణ
- ఢిల్లీలో నిరసనల కోసం రామ్‌లీలా మైదానం సహా మూడు కొత్త ప్రాంతాల గుర్తింపు

**తొలివార్త, ఢిల్లీ, అక్టోబర్ 12 :** దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్‌ను నిరసన స్థలాల జాబితా నుంచి తొలగించడంపై రాజకీయ దుమారం రేగింది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ నిర్ణయం ఏకపక్షమని, ప్రజాస్వామ్యంలో ప్రజలే నిరసన స్థలాన్ని నిర్ణయిస్తారని, ప్రభుత్వం కాదని నేతలు మండిపడ్డారు. ప్రభుత్వం నిరసన స్థలాన్ని మార్చగలదేమో కానీ, ప్రజల ఆగ్రహాన్ని తగ్గించలేదని స్పష్టం చేశారు.సోమవారం ఈ విషయంపై కాంగ్రెస్ ఎంపీ - మిగతా 2 లో

## ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతి 2026

- రాబర్ట్ హాల్, మైఖేల్ వుడ్‌ఫోర్డ్‌కు పురస్కారం
- స్థూల ఆర్థిక స్థిరీకరణకు అవసరమైన సూక్ష్మ ఆర్థిక పునాదులపై పరిశోధనకు గుర్తింపు
- స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న హాల్
- వుడ్‌ఫోర్డ్ కొలంబియా యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా ఉన్న వుడ్‌ఫోర్డ్
- ప్రభుత్వాలు, కేంద్ర బ్యాంకుల ఆర్థిక విధాన నిర్ణయాలకు వీరి పరిశోధనలు ప్రయోనకరం
- ఆర్థిక శాస్త్ర బహుమతిని స్వీడన్ కేంద్ర బ్యాంకు 1968లో ఏర్పాటు



2 లో..

## సౌదీపై దాడి అమెరికా రంగంలోకి దిగితే యుద్ధం మరింత భీకరమేనా?



2 లో

- సౌదీపై హూతీల దాడులతో పెరిగిన ప్రాంతీయ ఉద్రిక్తతలు
- యెమెన్‌లో సౌదీ మద్దతుతో ప్రభుత్వ దళాల ఎదురుదాడి
- అమెరికా ప్రత్యక్ష సైనిక చర్య చేపట్టే అవకాశంపై చర్చ
- సౌదీ రక్షణకు టర్కీ, పాకిస్థాన్ మద్దతు కీలకం
- హూతీల క్షిపణులు, డ్రోన్లు సౌదీకి సవాలు

## ఆంధ్రప్రదేశ్ స్థానిక ఎన్నికలు మున్సిపాలిటీల రిజర్వేషన్లు



- ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికలకు రిజర్వేషన్లకు తుది రూపు
- మొత్తం 106 మున్సిపాలిటీలు, 17 కార్పొరేషన్లకు తుది జాబితా విడుదల
- మున్సిపాలిటీలలో బీసీలకు 35, ఎస్సీలకు 14, ఎస్టీలకు 3 చైర్మన్ పీఠాలు
- అన్ని కేటగిరీలలో కలిపి మహిళలకు 50 స్థానాలు కేటాయింపు
- రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది

**తొలివార్త, అమరావతి, అక్టోబర్ 12 :** ఆంధ్రప్రదేశ్‌లో జరగనున్న పురపాలక ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 106 మున్సిపాలిటీలు, 17 మున్సిపల్ కార్పొరేషన్లలో చైర్మన్, మేయర్ పదవులకు రిజర్వేషన్లను ఖరారు చేస్తూ సోమవారం తుది జాబితాను ప్రకటించింది. ఈ ప్రకటనతో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో ఒక ముఖ్యమైన ఘట్టం పూర్తయింది. ఇక అన్ని రాజకీయ పార్టీలు తమ అభ్యర్థుల ఎంపికపై దృష్టి సారించేందుకు మార్గం సుగమమైంది.ప్రకటించిన జాబితా ప్రకారం, 106 మున్సిపాలిటీలలో చైర్మన్ పదవులకు గాను బీసీ (వెనుకబడిన తరగతులు) వర్గానికి 35 స్థానాలు, ఎస్సీ (షెడ్యూల్డ్ కులాలు) వర్గానికి 14 స్థానాలు, ఎస్టీ (షెడ్యూల్డ్ తెగలు) వర్గానికి 3 స్థానాలు కేటాయించారు. అన్ని కేటగిరీలలో కలిపి మహిళలకు మొత్తం 50 స్థానాలు రిజర్వ్ చేయడం గమనార్హం. - మిగతా 2 లో




## రైతు బజార్లలో కిలో సన్నబియ్యం రూ.50కే

- ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఏపీ రైతు బజార్లలో కెఎన్‌ఎం సన్నబియ్యం విక్రయాలు
- రూ.49కే అందుబాటులో ఉన్న బీపీటీ బియ్యం
- పెరిగిన ధరల నుంచి ప్రజలకు ఉపశమనం కల్పించే చర్య
- ఒక్కో కుటుంబానికి నెలకు 26 కిలోల ప్యాక్

**తొలివార్త, అమరావతి, అక్టోబర్ 12 :** సామాన్య ప్రజలకు ఊరట కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. - మిగతా 2 లో

## రూ.3222 కోట్ల విలువైన అభివృద్ధి పనులు

- వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు
- తిరుపతిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు
- తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో రూ.3222 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు



**తొలివార్త, అమరావతి, అక్టోబర్ 12 :** తిరుపతిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఇవాళ సచివాలయం నుంచి సీఎం చంద్రబాబు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో రూ.3222 కోట్ల విలువైన పనులకు శ్రీకారం చుట్టారు. తిరుమల కొండపై రద్దీ తగ్గించేందుకు కింద తిరుపతిలో వసతి సౌకర్యాల విస్తరణ చేపట్టనున్నారు.తిరుమలకు వచ్చే భక్తులకు వసతి నుంచి అన్నప్రసాదం, పార్కింగ్ నుంచి రవాణా వరకు అన్ని సౌకర్యాలను ఒకేచోట కల్పించేలా ఇంటిగ్రేటెడ్ పిలిగ్రిమ్ టౌన్‌షిప్‌తో పాటు టీటీడీ ఉద్యోగుల నివాస లేఅవుట్, తిరుపతి నగరంలో తొమ్మిది మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణానికి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. భక్తులకు అవసరమైన సమాచారం అందించేందుకు వెంకటాద్రి యాప్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.అలిపిరి వద్ద రూ.1332 కోట్లతో నాలుగు బ్లాకుల్లో 2700 గదులతో వసతి సముదాయాలను నిర్మించనున్నారు. వీటి ద్వారా రోజుకు 15,000ల మంది భక్తులకు వసతి కల్పించనున్నారు. రూ.160 కోట్లతో ఒకేసారి ఆరు వేల మంది భక్తులకు అన్నప్రసాదం అందించే కేంద్రాన్ని, రూ.486 - మిగతా 2 లో

# సంపాదకీయం

## రసాయన రియాక్టర్లుగా డంప్‌యార్డులు!



స్వచ్ఛత అంటే చెత్తను కనిపించకుండా చేయడమేనా? లేక పర్యావరణానికి హాని కలగకుండా దాన్ని నిర్వహించడమా? భారత పట్టణాల వ్యర్థాల నిర్వహణ తీరును పరిశీలిస్తే మొదటి పద్ధతే పాటిస్తున్నారని అర్థమవుతోంది. ప్రతి ఉదయం మున్సిపల్ వాహనాలు వీధుల్లో చెత్తను సేకరిస్తాయి. ప్రజలు శుభ్రమైన రోడ్లను చూస్తారు. పాలకులు పరిశుభ్రత విజయాలను ప్రచారం చేసుకుంటారు. కానీ నగర శివార్లలో పడేసిన అదే చెత్త కొద్ది రోజుల్లో విషవాయువులు వెదజల్లే, భూగర్భ జలాలను కలుషితం చేసే, ప్రజారోగ్యానికి ముప్పుగా మారే రసాయన రియాక్టరుగా రూపాంతరం చెందుతూ ఉంటుంది. ఈ వాస్తవం ప్రజా చర్చల్లో ఎక్కడా చోటు దక్కించుకోదు.ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో ఉత్పత్తి అయ్యే వ్యర్థాల్లో అధిక భాగం సేంద్రియమే. అవి పశువులకు మేతగా, పొలాలకు ఎరువుగా, ప్రకృతిలో మళ్లీ కలిసిపోయే వనరులుగా ఉపయోగపడేవి. కానీ పట్టణ జీవనశైలి వ్యర్థాల స్వరూపాన్నే మార్చేసింది. ప్లాస్టిక్ సంచులు, ప్యాకేజింగ్ పదార్థాలు, వైద్య వ్యర్థాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, బ్యాటరీలు, రసాయనాలు, నిర్మాణ వ్యర్థాలు, ఆహార అవశేషాలు అన్నీ ఒకే ట్రక్కులో చేరి, చివరకు ఒకే డంప్‌యార్డులో పడుతున్నాయి. అక్కడి నుంచి ప్రారంభమయ్యే రసాయన, జీవరసాయన చర్యలు సంవత్సరాల తరబడి కొనసాగుతుంటాయి. అందుకే ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తలు శాస్త్రీయ నిర్వహణ లేని డంప్‌యార్డుల్లాంటి స్థలాలను 'స్లో కెమికల్ రియాక్టర్లు'గా అభివర్ణిస్తున్నారు.డంప్‌యార్డు అనేది కేవలం చెత్త గుట్ట కాదు. అది నిరంతరం పనిచేసే జీవ, రసాయన ప్రయోగశాల. సేంద్రియ వ్యర్థాలు ఆక్సిజన్ లేని పరిస్థితుల్లో కుళ్లిపోవడంతో మీథేన్ వాయువు విడుదలవుతుంది. ఈ వాయువు కార్బన్ డై ఆక్సైడ్ కంటే అనేక రెట్లు ఎక్కువగా భూతాపాన్ని పెంచుతుంది. చెత్త గుట్టల్లో తరచూ చెలరేగే మంటలకు ఇదే కారణం. ఆ మంటల నుంచి విడుదలయ్యే డయాక్సిన్లు, ఫ్యూరాన్లు, సూక్ష్మ ధూళికణాలు ఊపిరితిత్తుల వ్యాధులకు, గుండె సమస్యలకు, క్యాన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉందని అనేక పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. వర్షాకాలంలో చెత్తలోంచి కారే లీచేట్ భూగర్భ జలాలను విషపూరితం చేస్తుంది. దశాబ్దాల పాటు ఆ ప్రభావం కొనసాగుతుంది.దేశవ్యాప్తంగా ప్రతి ఏటా పట్టణ ఘన వ్యర్థాల పరిమాణం పెరుగుతూనే ఉంది. కానీ దానికి అనుగుణంగా శాస్త్రీయ ప్రాసెసింగ్ కేంద్రాలు, రీసైక్లింగ్ వ్యవస్థలు, కంపోస్టింగ్ యూనిట్లు, వ్యర్థాల నుంచి శక్తి ఉత్పత్తి చేసే ప్రాజెక్టులు పెరగడం లేదు. ఫలితంగా ప్రతి నగరం తన శివార్లలో ఒక కొత్త పర్యావరణ సంక్షోభాన్ని సృష్టిస్తోంది.తెలంగాణ పరిస్థితి దీనికి మినహాయింపు కాదు. హైదరాబాద్‌లో ఇంటింటికీ చెత్త సేకరణ, యాంత్రిక శుభ్రత వంటి అంశాల్లో గణనీయమైన పురోగతి కనిపించినా, నగరం రోజూ ఉత్పత్తి చేస్తున్న వేల టన్నుల వ్యర్థాలను పూర్తిగా శాస్త్రీయంగా నిర్వహించడం ఇప్పటికీ సవాలుగానే ఉంది. వరంగల్‌లోని రాంపూర్ డంప్ యార్డు పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా ఏమీ లేదు. కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్ వంటి నగరాల్లోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది.స్వచ్ఛ భారత్ మిషన్ వల్ల పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెరిగింది. అనేక నగరాలు స్వచ్ఛత ర్యాంకుల్లో పోటీ పడుతున్నాయి. అయితే ఆ ర్యాంకుల్లో నగర వీధుల పరిశుభ్రతకు ఇచ్చిన ప్రాధాన్యం, డంప్‌యార్డుల శాస్త్రీయ నిర్వహణకు కూడా సమానంగా లభించిందా? అనే ప్రశ్నకు సమాధానం అంత సంతృప్తికరంగా లేదు. వీధుల్లో కనిపించని చెత్త, పట్టణ శివార్లలో కనిపించే పర్యావరణ విపత్తుగా మారితే దాన్ని అభివృద్ధి అనలేం.వేగంగా పట్టణీకరణ చెందుతున్న రాష్ట్రంగా పాత తప్పులను పునరావృతం చేయకుండా కొత్త నమూనాను అవలంబించే అవకాశం తెలంగాణకు ఉంది. ఇక్కడి నగరాల్లో భవిష్యత్తు వ్యర్థాల ఉత్పత్తిని దృష్టిలో ఉంచుకొని సమగ్ర ప్రణాళికలు రూపొందించాలి. ఇప్పటికే పేరుకుపోయిన చెత్త గుట్టలను బయోమైనింగ్ ద్వారా వేగంగా తొలగించాలి. మీథేన్‌ను వృథా కాకుండా విద్యుత్ ఉత్పత్తికి వినియోగించాలి. లీచేట్ శుద్ధి కేంద్రాలు, భూగర్భ జలాల నాణ్యత పర్యవేక్షణ, ఆధునిక రీసైక్లింగ్ వ్యవస్థలు ప్రతి నగరంలో తప్పనిసరి కావాలి.పౌరుల బాధ్యత కూడా అంతే ముఖ్యమైనది. ఇంటి వద్దే చెత్తను వేరు చేయడం, ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, స్థానిక సంస్థలతో సహకరించడం ప్రతి కుటుంబం అలవాటు చేసుకోవాలి. ప్రతి నగరం తన చెత్తను తానే బాధ్యతగా నిర్వహించగలిగినప్పుడే నిజమైన పరిశుభ్రత సాధ్యమవుతుంది. లేకపోతే మనం నిర్మిస్తున్నవి డంప్‌యార్డులు కాదు... భవిష్యత్ తరాలకు విషాన్ని తయారు చేసే భారీ రసాయన రియాక్టర్లే.

## రూ.3222 కోట్ల విలువైన అభివృద్ధి పనులు

**మొదటిపేజీ తరువాయి -** కోట్లతో నాలుగు పిలిగ్రిమ్ ఎమినిటీస్ కాంప్లెక్స్‌లను అభివృద్ధి చేయనున్నారు. వీటిలో ఒకేసారి 16,000ల మంది భక్తులు విశ్రాంతి తీసుకునే సౌకర్యాలు కల్పించనున్నారు.అదేవిధంగా రూ.311 కోట్లతో 4500 వాహనాలు నిలిపే బహుళ అంతస్తుల పార్కింగ్ సముదాయం, రూ.90 కోట్లతో 30 బస్ బేలతో ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్ టెర్మినల్ నిర్మించనున్నారు. పిలిగ్రిమ్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్, డిజిటల్ సమాచార కేంద్రం, అత్యవసర వైద్య సహాయ కేంద్రాలు, ఆధునిక భద్రతా వ్యవస్థలను కూడా ఏర్పాటు చేయనున్నారు. తిరుమలపై రద్దీని తగ్గించి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఈ టౌన్‌షిప్‌ను అభివృద్ధి చేయనున్నారు.మరోవైపు, 418 ఎకరాల్లో 5192 మంది టీటీడీ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు కల్పించేందుకు రూ.230 కోట్లతో మౌలిక వసతులు అభివృద్ధి చేయనున్నారు. తిరుపతి నగరంలో రూ.242 కోట్లతో తొమ్మిది మాస్టర్ ప్లాన్ రోడ్లతో పాటు, తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయానికి మూడు మాస్టర్ ప్లాన్ రహదారులను అభివృద్ధి చేయనున్నారు. ఇంటిగ్రేటెడ్ పిలిగ్రిమ్ టౌన్‌షిప్ రెండేళ్లలో పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. దేవుడి కోసం పనిచేసే ఏజెన్సీలకు అవకాశం ఇవ్వాలని చెప్పారు. తిరుమలలోని వాతావరణం ఇంటిగ్రేటెడ్ పిలిగ్రిమ్ టౌన్‌షిప్‌లో ఉండాలని తెలిపారు. తిరుపతిలో పవిత్రమైన వాతావరణం లేకపోతే మంచిది కాదని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## రైతు బజార్లలో కిలో సన్నబియ్యం రూ.50కే

**మొదటిపేజీ తరువాయి -** బహిరంగ మార్కెట్‌లో బియ్యం ధరలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో, రైతు బజార్ల ద్వారా నాణ్యమైన సన్నబియ్యాన్ని సరసమైన ధరకే అందించేందుకు శ్రీకారం చుట్టింది. నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతు బజార్లలో కేఎన్ఎం, ఆర్ఎన్ఆర్ రకం సన్నబియ్యాన్ని కిలో రూ. 50కే విక్రయిస్తున్నారు.ఇప్పటికే రైతు బజార్లలో బీపీటీ రకం బియ్యం కిలో రూ. 49కు అందుబాటులో ఉండగా, తాజాగా కేఎన్ఎం రకాన్ని కూడా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. ఒక్కో కుటుంబానికి నెలకు 26 కిలోల ప్యాకింగ్‌ను పంపిణీ చేయనున్నారు. బహిరంగ మార్కెట్‌లో సన్నబియ్యం ధర కిలో రూ. 90 వరకు ఉన్న తరుణంలో, ప్రభుత్వ నిర్ణయం సామాన్యులకు భారీ ఊరటనివ్వనుంది. నాణ్యమైన బియ్యాన్ని తక్కువ ధరకే ప్రజలకు చేరవేయడమే ఈ పథకం ప్రధాన లక్ష్యం.ఈ విక్రయాలను పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విజయవాడలోని భవానీపురం రైతు బజార్‌లో నేడు లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ప్రజలు తమ సమీపంలోని రైతు బజార్లను సంప్రదించి ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని ప్రభుత్వం సూచించింది.

## రాహుల్‌గాంధీ చేపట్టిన ఉద్యమమే దేశాన్ని కాపాడబోతుంది

**మొదటిపేజీ తరువాయి -** కాకుండా ప్రజలు ఎన్నుకునే పద్ధతి తీసుకువచ్చారని కొనియాడారు. 1950లో తొలిసారి ఎస్ఐఆర్ పద్ధతిని అమలు చేశారని పేర్కొన్నారు.బీజేపీ వ్యతిరేకుల ఓట్లు తొలగించాలని జ్ఞానేశ్‌కుమార్‌ను టాస్క్ ఇచ్చారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ప్రధానంగా బీజేపీని వ్యతిరేకించేదని, యువత, నిరుద్యోగులు, పేదలు, ఇప్పుడు యువత, నిరుద్యోగులు, పేదల ఓట్లు తొలగించాలని జ్ఞానేశ్‌కుమార్ చూస్తున్నారని ఆరోపించారు. ఎస్ఐఆర్‌లో తప్పులు జరగుతున్నాయని మిగతా ఇద్దరు ఈసీలు వ్యతిరేకించారని, జ్ఞానేశ్‌కుమార్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు బయటపడిందని విమర్శించారు. అలాంటి జ్ఞానేశ్‌కుమార్‌ను తొలగించేందుకు ప్రధాని మోదీకి అభ్యంతరం ఏమిటని ప్రశ్నించారు."సర్ ప్రక్రియ జరగని రాష్ట్రాల్లో బీజేపీ ఓడిపోయింది. సర్ ప్రక్రియ జరిగిన బిహార్, బంగాల్‌లో బీజేపీ గెలిచింది. దేశంలో జనాభా పెరుగుతుంటే ఓటర్ల సంఖ్య కూడా పెరగాలి కదా. మరి దేశంలో ఓటర్ల సంఖ్య 97 కోట్ల నుంచి 81 కోట్లకు ఎందుకు తగ్గింది?. దళితులు, ఆదివాసీలు, యువత, నిరుద్యోగుల్లో బీజేపీపై వ్యతిరేకత ఉంది".బీజేపీ వ్యతిరేకులైన దళితులు, ఆదివాసీలు, యువత, నిరుద్యోగుల ఓట్లను తొలగిస్తున్నారని సీఎం ఆరోపించారు. పేదలను ఓటు లేని నిరాయుధులుగా మార్చాలని బీజేపీ కుట్ర చేస్తోందని విమర్శించారు. రాహుల్‌గాంధీ చేపట్టిన జ్ఞానేశ్‌కుమార్ గోబ్యాక్ ఉద్యమమే దేశాన్ని కాపాడబోతుందని, దేశ మనుగడకు సంబంధించిన ఉద్యమంలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ఆంధ్రప్రదేశ్ స్థానిక ఎన్నికలు.. మున్సిపాలిటీల రిజర్వేషన్లు



**మొదటిపేజీ తరువాయి -** కేటగిరీల వారీగా రిజర్వ్ చేయబడిన పురపాలక సంఘాల పూర్తి వివరాలు కింద ఇవ్వబడ్డాయి.

కేటగిరీల వారీగా పురపాలక సంఘాల జాబితా

ఎస్టీ (షెడ్యూల్డ్ తెగలు) – 3

ఎస్టీ – మహిళ: గూడూరు

ఎస్టీ – జనరల్: ఆత్మకూరు, ఆలూరు

ఎస్సీ (షెడ్యూల్డ్ కులాలు) – 14

ఎస్సీ – మహిళ: కొండపల్లి, నిడదవోలు, యలమంచిలి, చింతలపూడి, సూళ్లూరుపేట, గుత్తి, చీరాల.

ఎస్సీ – జనరల్: ఉయ్యూరు, నూజివీడు, కుప్పం, సామర్లకోట, పిఠాపురం, బాపట్ల, పొదిలి.

బీసీ (వెనుకబడిన తరగతులు) – 35

బీసీ – మహిళ: జంగారెడ్డిగూడెం, నర్సీపట్నం, నాయుడుపేట, చిలకలూరిపేట, ఇచ్ఛాపురం, కొవ్వూరు, పాలకొల్లు, గుంతకల్, గుడివాడ, నందిగామ, ముమ్మిడివరం, మదనపల్లె, నరసరావుపేట, అమలాపురం.

బీసీ – జనరల్: కావలి, కదిరి, బి.కొత్తకోట, కందుకూరు, హిందూపురం, ఆత్మకూరు (నెల్లూరు), అద్దంకి, కమలాపురం, నెల్లిమర్ల, మడకశిర, ఆళ్లగడ్డ, గురజాల, దాచేపల్లి, గొల్లప్రోలు, మార్కాపురం, నంద్యాల, బేతంచెర్ల, నందికొట్కూరు, దర్శి, గూడూరు (కర్నూలు), మైదుకూరు, బద్వేల్.

జనరల్ కేటగిరీ (మహిళ)

ఈ కేటగిరీ కింద మొత్తం 27 మున్సిపాలిటీలను మహిళలకు కేటాయించారు.కనిగిరి, వెంకటగిరి, నరసాపురం, పలాస–కాశీబుగ్గ, పెడన, పలమనేరు, జమ్మలమడుగు, ఆకివీడు, పాలకొండ, పొన్నూరు, భీమవరం, జగ్గయ్యపేట, బుచ్చిరెడ్డిపాలెం, యర్రగుంట్ల, యలమంచిలి, కళ్యాణదుర్గ్, ఆమదాలవలస, పుంగనూరు, మాచర్ల, రాజంపేట, ఆదోని, డోన్, రాజాం, బొబ్బిలి, రేపల్లె, పులివెందుల, ఎమ్మిగనూరు.

అన్‌రిజర్వ్ (జనరల్)

కింది 26 మున్సిపాలిటీలు ఏ రిజర్వేషన్ పరిధిలోకి రాకుండా అన్‌రిజర్వ్‌గా ఉన్నాయి.పుట్టపర్తి, పెనుకొండ, రాయచోటి, సాలూరు, తాడేపల్లిగూడెం, తణుకు, తెనాలి, రామచంద్రాపురం, సత్తెనపల్లె, శ్రీకాళహస్తి, తుని, పార్వతీపురం, ప్రొద్దుటూరు, పుత్తూరు, మండపేట, నగరి, చీమకుర్తి, తిరువూరు, రాయదుర్గ్, గిద్దలూరు, వినుకొండ, పెద్దాపురం, ధర్మవరం, తాడిపత్రి, పిడుగురాళ్ల.ఈ అధికారిక ప్రకటన వెలువడటంతో, మున్సిపల్ ఎన్నికలపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్ కూడా వెలువడే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఈ రిజర్వేషన్ల ఆధారంగా ప్రధాన రాజకీయ పక్షాలు తమ వ్యూహాలకు పదునుపెట్టడం, బలమైన అభ్యర్థులను నిలబెట్టేందుకు కసరత్తులు ప్రారంభించనున్నాయి. రాబోయే రోజుల్లో పురపాలక రాజకీయాలు మరింత వేడెక్కనున్నాయి.

## నిరసన స్థలంగా జంతర్ మంతర్ తొలగింపు

**మొదటిపేజీ తరువాయి -** మనీశ్ తివారీ మాట్లాడుతూ, "ఈ అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని భావిస్తున్నాం. అందుకే ప్రతిపక్షాలన్నీ కలిసి బారాఖంబా రోడ్డుకు వెళ్తున్నాం. సాధారణంగా బోట్ క్లబ్‌లో నిరసనలు జరుగుతాయి. మీరు నిరసన వేదికలను మార్చవచ్చు, కానీ ప్రజల కోపాన్ని తగ్గించలేరు" అని అన్నారు. అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లాంబా స్పందిస్తూ, "దీన్ని ఎలా రద్దు చేస్తారు? ప్రజాస్వామ్యంలో ఎక్కడ నిరసన చేయాలో ఎవరు నిర్ణయిస్తారు? అన్యాయం, అణచివేతకు వ్యతిరేకంగా గళం విప్పడానికి భారతదేశంలోని ప్రతి అంగుళం స్వేచ్ఛాయుతమైనదే. ఈ స్వేచ్ఛను మాకు రాజ్యాంగం ఇచ్చింది" అని పేర్కొన్నారు.మరికొందరు కాంగ్రెస్ నేతలు తమదైన శైలిలో వ్యంగ్యంగా విమర్శలు గుప్పించారు. "ప్రభుత్వం ఈ దేశ పౌరులుగా మమ్మల్ని గుర్తించడం లేదు కాబట్టి, బంగ్లాదేశ్, చైనా వంటి దేశాల్లో ఎక్కడైనా నిరసన స్థలం చూపిస్తే అక్కడికి వెళ్లి నిరసన తెలుపుతాం" అని సందీప్ దీక్షిత్ అన్నారు. హరియాణా ప్రతిపక్ష నేత భూపిందర్ సింగ్ హుడా మాట్లాడుతూ.. ప్రభుత్వం భయపడి ఒదని, ప్రజల గొంతు నొక్కాలని చూస్తోందని ఆరోపించారు. "ఢిల్లీ వారి తండ్రి ఆస్తి అన్నట్లుగా.. ఇక ఢిల్లీకి రావద్దని కూడా చెబుతారు" అని ఎంపీ చరణ్‌జిత్ సింగ్ చన్నీ విమర్శించగా, "ఇకపై హిమాలయాల శిఖరాలపై నిరసన చేస్తాం" అని మరో ఎంపీ ఇమ్రాన్ మసూద్ వ్యాఖ్యానించారు.హోం మంత్రిత్వ శాఖ కమిటీ సిఫార్సుల మేరకు జంతర్ మంతర్‌ను నిరసనల కోసం నిర్దేశించిన స్థలం జాబితా నుంచి డీ-నోటిఫై చేసినట్లు ఢిల్లీ పోలీసులు అధికారిక ప్రకటన విడుదల చేశారు. నిరసనల కోసం ఢిల్లీలోని రామ్‌లీలా మైదానం, బురారీ గ్రౌండ్, తూర్పు ఢిల్లీలోని సీబీడీ గ్రౌండ్ అనే మూడు కొత్త ప్రదేశాలను కేటాయించినట్లు తెలిపారు. ఈ నిర్ణయం కేంద్రం, ప్రతిపక్షాల మధ్య మరో రాజకీయ ఘర్షణకు దారితీసింది.

## ఆర్థిక శాస్త్రంలో నోబెల్ బహుమతి 2026

**మొదటిపేజీ తరువాయి -**

ఆర్థిక శాస్త్రంలో 2026 నోబెల్ బహుమతిని అమెరికా ఆర్థికవేత్తలు రాబర్ట్ ఈ. హాల్, మైఖేల్ వుడ్‌ఫోర్డ్‌కు ప్రకటించారు. స్థూల ఆర్థిక వ్యవస్థలో ఒడుదొడుకులను నియంత్రించేందుకు ఉపయోగపడే నమూనాల రూపకల్పనకు అవసరమైన సూక్ష్మ ఆర్థిక పునాదులపై వారు చేసిన పరిశోధనకు ఈ పురస్కారం దక్కింది. స్టాక్‌హోమ్‌లోని రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ సోమవారం ఈ విషయాన్ని ప్రకటించింది.రాబర్ట్ ఈ. హాల్ స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో ఆర్థికశాస్త్ర ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. మైఖేల్ వుడ్‌ఫోర్డ్ కొలంబియా యూనివర్సిటీలో రాజకీయ ఆర్థికశాస్త్ర విభాగంలో ప్రొఫెసర్‌గా ఉన్నారు. వీరి పరిశోధనలు ఆర్థిక వ్యవస్థలో వృద్ధి, మాంద్యం వంటి పరిస్థితులను ప్రభుత్వాలు, కేంద్ర బ్యాంకులు మరింత సమర్థంగా ఎదుర్కొనేందుకు తోడ్పడతాయి. ఆర్థిక వ్యవస్థలో చోటుచేసుకునే మార్పులను అర్థం చేసుకుని తగిన విధాన నిర్ణయాలు తీసుకోవడంలో ఈ అధ్యయనాలు కీలకంగా నిలుస్తాయి.ఆర్థిక శాస్త్రంలో ఈ పురస్కారాన్ని అధికారికంగా 'ఆల్ఫ్రెడ్ నోబెల్ స్మారకార్థం స్వెరిజెస్ రిక్స్‌బ్యాంక్ ఆర్థిక శాస్త్ర బహుమతి' అని పిలుస్తారు. స్వీడన్ కేంద్ర బ్యాంకు 1968లో దీన్ని ఏర్పాటు చేసింది. 1969లో తొలిసారిగా ప్రదానం చేశారు. ఆల్ఫ్రెడ్ నోబెల్ తన వీలునామాలో పేర్కొన్న అసలు ఐదు నోబెల్ బహుమతుల్లో ఆర్థిక శాస్త్ర పురస్కారం లేదు. అయినప్పటికీ మిగతా నోబెల్ పురస్కారాలతో పాటే ఏటా డిసెంబర్ 10న దీన్ని అందజేస్తారు. 1896లో అదే రోజున నోబెల్ మరణించారు.2025లో ఈ బహుమతి జోయెల్ మోకిర్, ఫిలిప్ అఘియోన్, పీటర్ హోవిట్‌లకు లభించింది. సాంకేతిక పురోగతి, నూతన ఆవిష్కరణలు దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధికి ఎలా దోహదపడతాయో వివరించినందుకు వారిని ఎంపిక చేశారు.

## సౌదీపై దాడి.. అమెరికా రంగంలోకి దిగితే యుద్ధం మరింత భీకరమేనా?

**మొదటిపేజీ తరువాయి -** మధ్యప్రాచ్యంలో ఇప్పటికే రగులుతున్న యుద్ధాగ్ని మరింత విస్తరించే ప్రమాదం కనిపిస్తోంది. సౌదీ అరేబియాపై హూతీల దాడులు.. యెమెన్‌లో సౌదీ మద్దతుతో జరుగుతున్న సైనిక చర్యలు.. అమెరికా ప్రత్యక్షంగా రంగంలోకి దిగే అవకాశాలు.. ఈ పరిణామాలన్నీ ప్రాంతీయ సంక్షోభాన్ని మరో స్థాయికి తీసుకెళ్లే సూచనలు కనిపిస్తున్నాయి. సౌదీపై దాడులతో మొదలైన తాజా ఉద్రిక్తత.. అమెరికా, టర్కీ, పాకిస్థాన్‌లనూ ఈ ఘర్షణలోకి లాగుతుందా? అన్న ఆందోళనలు పెరుగుతున్నాయి.సౌదీ రాజధాని రియాద్‌లోని ప్రధాన విమానాశ్రయంపై శనివారం జరిగిన దాడిలో 12 మంది మరణించగా, దాదాపు 300కు పైగా మంది గాయపడ్డారు. ఆదివారం మరో దాడిలో ఒకరు మరణించగా, 11 మంది గాయపడ్డారు. ఈ దాడులకు తామే బాధ్యులమని హూతీలు ప్రకటించారు. యెమెన్ రాజధాని సనాపై సౌదీ దాడులకు ప్రతిస్పందనగానే వీటిని చేపట్టినట్లు పేర్కొన్నారు.యెమెన్‌లో కీలక ప్రాంతాలపై హూతీలు పట్టు సాధించడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఎర్ర సముద్రం దక్షిణ ద్వారం వద్ద ఉన్న 'బాబ్ అల్ మండెబ్' జలసంధి సమీపంలో హూతీలు భూభాగాలను ఆక్రమించారు. ప్రపంచ వాణిజ్య నౌకాయానానికి ఈ మార్గం అత్యంత కీలకం. దీంతో యెమెన్ ప్రభుత్వ దళాలు ఎదురుదాడి ప్రారంభించాయి. వాటికి సౌదీ యుద్ధవిమానాలు మద్దతిస్తున్నాయి. హూతీల అధీనంలోని మొఖా ఓడరేవును తిరిగి స్వాధీనం చేసుకున్నామని సౌదీ నేతృత్వంలోని సంకీర్ణ దళాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో హూతీలు సౌదీపై దాడులను తీవ్రతరం చేస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.సౌదీపై దాడుల్లో ఓ అమెరికా పౌరుడు మరణించడంతో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై ఒత్తిడి పెరుగుతోంది. హూతీలపై అమెరికా దాడులు చేపడుతుందా? అని ప్రశ్నించగా.. ఆ అవకాశాన్ని పరిశీలిస్తామని ట్రంప్ చెప్పారు. సౌదీకి ప్రత్యక్ష సైనిక సహాయం, గగనతల రక్షణ వ్యవస్థల బలోపేతం, నిఘా సమాచారాన్ని పంచుకోవడం వంటి చర్యలు అవసరమని అమెరికా నిఘా విభాగంలో పనిచేసిన విలియం ఉషర్ అభిప్రాయపడ్డారు. అయితే ఇరాన్‌తో ఉద్రిక్తతలు మరింత పెరగకుండా చూడాలన్నది వాషింగ్టన్ ముందున్న సవాలు.సౌదీపై దాడులతో విమానాశ్రయ కార్యకలాపాలు నిలిచిపోయాయి. అంతర్జాతీయ విమానయాన సంస్థలు అప్రమత్తమయ్యాయి. రియాద్‌లో జరగాల్సిన కీలక వ్యాపార కార్యక్రమాలపైనా ప్రభావం పడుతోంది. విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్న సౌదీకి ఈ పరిణామాలు సవాలుగా మారాయి. మరోవైపు, హూతీల వద్ద ఇరాన్ రూపకల్పన చేసిన బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లు ఉన్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. చౌకగా తయారు చేయగల డ్రోన్లతో సుదూర దాడులు చేసే సామర్థ్యం ఆ ముఠాకు ఉండటం సౌదీకి పెద్ద సమస్యగా మారింది.హూతీల దాడులను అడ్డుకోవడం సౌదీకి అంత సులభం కాదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. గతంలో సౌదీ, అమెరికా దాడులను ఎదుర్కొన్నప్పటికీ ఆ ముఠా తన సామర్థ్యాలను నిలబెట్టుకుంది. ఇప్పుడు సౌదీ మరింత తీవ్రంగా స్పందిస్తే హూతీలు ప్రతిదాడులకు దిగే అవకాశం ఉంది. అమెరికా ప్రత్యక్షంగా రంగంలోకి దిగితే ఘర్షణ మరింత విస్తరించవచ్చు. అదే జరిగితే యెమెన్‌కే పరిమితమైన పోరు.. మధ్యప్రాచ్యంలోని మరిన్ని దేశాలను ప్రభావితం చేసే సంక్షోభంగా మారే ప్రమాదం ఉంది.

## 'NO' అని రిప్లై ఇచ్చినందుకే ఒకరి బ్యాంక్ ఖాతా నిలువునా ఖాళీ అయిపోయింది!

**మొదటిపేజీ తరువాయి -** ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సోషల్ మీడియా వేదికగా హెచ్చరించారు. ఈ మోసం ఎలా పనిచేస్తుందో, దాని నుంచి ఎలా రక్షించుకోవాలో ఆయన సమగ్రంగా వివరించారు.సైబర్ కేటుగాళ్లు పక్కా ప్రణాళికతో ఈ మోసానికి పాల్పడుతున్నారు. ముందుగా, గుర్తుతెలియని వాట్సాప్ నంబర్ నుంచి మీ ఫోన్‌కు ఒక సందేశం వస్తుంది. 'మీ బ్యాంక్ ఖాతా నుంచి ఇంత మొత్తం డెబిట్ అయ్యింది' అని ఆ మెసేజ్‌లో ఉంటుంది. అది చూసిన వెంటనే ఎవరైనా కంగారుపడటం సహజం. ఆ కంగారును ఆసరాగా చేసుకుని, వెంటనే మరో సందేశం పంపుతారు. 'ఈ లావాదేవీ మీరు చేయకపోతే, వెంటనే చీూ అని రిప్లై ఇవ్వండి' అని అందులో సూచిస్తారు. ఖాతాలో డబ్బులు పోయాయన్న ఆందోళనతో చాలామంది ఆలోచించకుండా 'చీూ' అని టైప్ చేసి పంపేస్తారు.అక్కడే అసలు మోసం దాగి ఉంది. మీరు 'చీూ' అని సమాధానం పంపిన మరుక్షణమే, ఆ సందేశంలో కంటికి కనిపించకుండా దాగి ఉన్న మాల్‌వేర్ స్క్రిప్ట్ లేదా ఆటో ఎగ్జిక్యూషన్ ఫైల్స్ యాక్టివేట్ అవుతాయి. ఈ ఫైల్స్ హ్యాకర్లకు మీ మొబైల్ ఫోన్‌పై పూర్తి నియంత్రణను (రిమోట్ యాక్సెస్) అందిస్తాయి. దీంతో వారు మీ ఫోన్‌లోని బ్యాంకింగ్ యాప్‌లు, పాస్‌వర్డ్‌లు, ఇతర సున్నితమైన సమాచారాన్ని సులభంగా దొంగిలించి, క్షణాల్లో మీ బ్యాంక్ ఖాతాను పూర్తిగా ఖాళీ చేస్తారు. ఇటీవల ఓ చార్టర్డ్ అకౌంటెంట్ సైతం ఈ మోసం బారిన పడి భారీగా నష్టపోయిన ఘటన ఈ దాడి తీవ్రతకు అద్దం పడుతోంది.గుర్తుతెలియని నంబర్ల నుంచి బ్యాంక్ లావాదేవీల పేరుతో వచ్చే సందేశాలకు ఎట్టిపరిస్థితుల్లోనూ 'జుూ' లేదా 'చీూ' అని రిప్లై ఇవ్వకూడదు.అలాంటి సందేశాలు రాగానే కంగారు పడకుండా, వెంటనే ఆ నంబర్‌ను బ్లాక్ చేసి, చాట్‌ను పూర్తిగా డిలీట్ చేయాలి. నిజంగా మీ ఖాతా నుంచి డబ్బు కట్ అయిందో లేదో తెలుసుకోవడానికి మీ బ్యాంక్ అధికారిక మొబైల్ యాప్ లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా మాత్రమే చెక్ చేసుకోవాలి. వాట్సాప్ సందేశాలను అస్సలు నమ్మవద్దు.ఏ అధికారిక బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థ కూడా వాట్సాప్ ద్వారా ఇలాంటి లావాదేవీల ధ్రువీకరణ కోరదని గుర్తుంచుకోవాలి.ఒకవేళ పొరపాటున ఎవరైనా ఈ మోసానికి గురైతే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా 'గోల్డెన్ అవర్'లో స్పందించాలని సజ్జనార్ సూచించారు. వెంటనే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ '1930'కి కాల్ చేయాలి. లేదా ఴఎఎవతీఎతీఱఎవ.ౌశీఙ.ఱఅ వెబ్ సైట్‌లో ఫిర్యాదు నమోదు చేయాలి. మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేస్తే, దొంగిలించబడిన డబ్బును ఫ్రీజ్ చేసి తిరిగి రాబట్టే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆయన వివరించారు. కంగారులో ఇచ్చే ఒక్క సమాధానం జీవితకాల సంపాదనను హరించివేయగలదని, కాబట్టి ప్రతి ఒక్కరూ అత్యంత జాగ్రత్తగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఈడీ, సీబీఐ సరిపోక ఈసీని వాడుకుంటున్నారు



**మొదటిపేజీ తరువాయి -** ఎన్నికల కమిషన్‌ను (ఈసీ) కూడా దుర్వినియోగం చేస్తోందని ఆయన ఆరోపించారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను అడ్డం పెట్టుకుని బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నవారి ఓట్లను తొలగించే బాధ్యతను చీఫ్ ఎలక్షన్ కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌కు అప్పగించారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. 1950లో ప్రజలకు ఓటు హక్కు కల్పించడానికి తీసుకొచ్చిన ఈ ప్రక్రియను, ఇప్పుడు బీజేపీ తన వ్యతిరేకుల ఓట్లను తొలగించడానికి వాడుకుంటోందని విమర్శించారు. ఈ చర్యల ద్వారా.. బీజేపీని వ్యతిరేకించే యువత, నిరుద్యోగులు, పేదలను లక్ష్యంగా చేసుకున్నారని ఆయన పేర్కొన్నారు.ఈసీలోని మిగతా ఇద్దరు కమిషనర్లు ఎస్ఐఆర్ ప్రక్రియలోని లోపాలను వ్యతిరేకించారని, దీనివల్ల జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలు బయటపడ్డాయని రేవంత్ రెడ్డి తెలిపారు. అలాంటి అధికారిని తొలగించడానికి ప్రధాని నరేంద్ర మోదీకి అభ్యంతరం ఎందుకని ఆయన ప్రశ్నించారు. బీజేపీ మత, ప్రాంతీయ ప్రాతిపదికన ప్రజలను విభజించి, ధనవంతులు–బీజేపీ మద్దతుదారులు ఒకవైపు, పేదలు–గిరిజనులు–బీజేపీ వ్యతిరేకులు మరోవైపు అనేలా రెండు వర్గాలుగా చూస్తోందని ఆరోపించారు.ఈ పరిస్థితిని మరో స్వాతంత్ర్య సంగ్రామంగా అభివర్ణించిన రేవంత్, రాహుల్ గాంధీ చేపట్టిన 'జ్ఞానేశ్ కుమార్ గో బ్యాక్' ఉద్యమం దేశాన్ని కాపాడుతుందని అన్నారు. గతంలో జ్ఞానేశ్ కుమార్ నియామకాన్ని రాహుల్ గాంధీ వ్యతిరేకించిన విషయాన్ని కూడా ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.

## ప్రజల దాహం కంటే బీర్లే ముఖ్యమా?



**మొదటిపేజీ తరువాయి -** గుప్పించారు. కోట్ల మంది ప్రజల తాగునీటి అవసరాలను పక్కనపెట్టి, బీర్ ఫ్యాక్టరీలకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన... ప్రభుత్వం నీటి, విద్యుత్ నిర్వహణలో పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు.సింగూరు ప్రాజెక్టు అంశాన్ని హరీశ్ రావు ప్రత్యేకంగా ప్రస్తావించారు. మరమ్మతుల పేరుతో ప్రాజెక్టు నుంచి 29 టీఎంసీల నీటిని ఖాళీ చేసి, పనులను అసంపూర్తిగా వదిలేశారని విమర్శించారు. ప్రస్తుతం ప్రాజెక్టులో కేవలం 3 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉన్నా, దానిని బీర్ ఫ్యాక్టరీలకు తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ చర్య వల్ల హైదరాబాద్, రంగారెడ్డి, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్ జిల్లాల ప్రజల తాగునీటి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఫల్యాల వల్లే రాష్ట్రంలో కరెంట్ కోతలు పెరిగాయని, ప్రభుత్వ విధానాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని హరీశ్ రావు అన్నారు. ఎల్ నినో ప్రభావంపై ముందుగానే హెచ్చరికలు ఉన్నప్పటికీ, దేవాదుల, కల్వకుర్తి వద్ద నీటిని లిఫ్ట్ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, ఇది కృత్రిమ కరవుకు దారితీసిందని దుయ్యబట్టారు. మద్యం కంపెనీలకు నీటి కొరత రాకూడదని ఎక్సైజ్ మంత్రి వ్యాఖ్యానించడాన్ని ఆయన తప్పుపట్టారు.

తొలివార్త
RNI : TGTEL/25/A0357
మంగళవారం 13 -10 - 2026

## మల్లన్న గుడి సమీపంలో
## రూ.25 లక్షలతో నిర్మించిన వంతెనను ప్రారంభించిన
### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 12 ( తొలివార్త ):** అశ్వాపురం మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామం కొత్తగూడెం వెళ్లి రోడ్డు మార్గం జాతీయ రహదారి ప్రక్కన మల్లన్నగుడి సమీపంలో ఎస్‌డీఎఫ్ గ్రాంట్ కింద రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన వంతెనను, ఆదివారం నాడు తెలంగాణ ఎస్టి సంక్షేమ కమిటీ చైర్మన్ మరియు పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ వంతెన అందుబాటులోకి రావడంతో మల్లెల మడుగు మొండికుంట గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం, కొనసాగనున్నాయని, ఎన్నో,తరతరాల,నుండి, ఎదురుచూస్తున్న స్థానిక గ్రామాల ప్రజల యొక్క చిరకాల స్వప్నం నెరవేరిందని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు, సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఊసా అనిల్ కుమార్, వరలక్ష్మి కన్స్ట్రక్షన్ అధినేత వేములపల్లి రమేష్, బూరెడ్డి వెంకటరెడ్డి, తుక్కాని మధుసూదన్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు మచ్చా నరసింహారావు, ఎట్టి నరేష్, కుంజా జాను, ఉపసర్పంచులు శీలం సంజీవ రెడ్డి, హర్షా నాయక్, నాయకులు తూము వీరాఘవులు, ఆవుల రవి, బచ్చు వెంకటరమణ, సామకూరి వెంకన్న, బరాజు సంపత్, బేతం రామకృష్ణ, లంకమల్ల కొండలరావు, సోడే వెంకటేశ్వర్లు, తెల్లం వీరభద్రం, సురకంటి గంగారెడ్డి, కందిమల్ల రామిరెడ్డి, కందాల వెంకటరెడ్డి, చెంచల రాము, మాచిరెడ్డి వెంకటరెడ్డి, తెల్లం నాగరాజు, గొల్లపల్లి నరేష్, వేముల విజయ్, రావులపల్లి నరసింహారావు, రాంబాబు, వెంకన్న, నవీన్,పద్దం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ను మర్యాదపూర్వకంగా కలిసిన
### నూతన సీఐ సట్ల రాజు ఎక్సైజ్ సీఐ కృష్ణయ్య



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 12 ( తొలివార్త ):** భద్రాచలం పోలీస్ స్టేషన్‌కు నూతనంగా నియమితులైన సీఐ సట్ల రాజు, మరియు భద్రాచలం ఎక్సైజ్ శాఖ నూతన సీఐ కృష్ణయ్య,లు వారు, వేరువేరుగా భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ని సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి పూల మొక్కను అందజేసి,వారు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అధికారులతో మాట్లాడుతూ, నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శాంతి భద్రతలపై,అల్లరి మూకలపై కఠినంగా వ్యవహరించాలని పట్టణంలోని, ప్రజల కు, సేవలు అందించాలని, గంజాయి డ్రగ్స్ అటువంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితులు, శాంతిభద్రతలకు సంబంధించిన అంశాలపై కొద్దిసేపు చర్చించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ పార్టీ నాయకులు, రత్నం రామ కాంత్ గాడి విజయ్ భాను చౌదరి తిరుపతిరావు,ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్
## రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన
### ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గాంధీ పదం అధ్యక్షులు బూసి రెడ్డి శంకర్ రెడ్డి




**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 12 ( తొలివార్త ):** భద్రాచలం పట్టణ కేంద్రంలో అంతర్జాతీయ గాంధీ అధ్యక్షులు బూసి రెడ్డి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో భద్రాచలం బూర్గంపాడు మండలాల నాయకులు కార్యకర్తలతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన లో భాగంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ గాంధీ పదం ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ నిరసన కార్యక్రమాలో కేంద్ర ఎన్నికల సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అందరూ భాగస్వాములై ముందడుగు వేయాలని ఆయన,పిలుపునిచ్చారు. భద్రాచలం నియోజకవర్గం లో ఉద్యమాన్ని ఉధృతంగా విస్తరింపజేసి రాహుల్ గాంధీ,కి మద్దతుగా ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టి అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చాలని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తెలియజేశారు. ఈ మేరకు అంతర్జాతీయ గాంధీ పదం అధ్యక్షులు డాక్టర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడుతూ తప్పనిసరిగా భద్రాచలం నియోజకవర్గం కాకుండా రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో అట్టడుగు స్థాయి వరకు గాంధీ పదం కమిటీలను విస్తరించి రాహుల్ గాంధీ చేపడుతున్న ఉద్యమాన్ని కి, మద్దతుగా నిలచి, సర్ పేరుతో ఓట్లను తొలగిస్తున్న కేంద్రంలో నరేంద్ర మోడీ జ్ఞానేశ్ కుమార్ ఆడుతున్న డ్రామాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యేంతవరకు శ్రమించబోమని డాక్టర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీ పదం డివిజనల్ కన్వీనర్ తాండ్ర నరసింహారావు జిల్లా సభ్యులు హనుమంతు మండల అధ్యక్షులు గంజి సంపత్ , రామచంద్ర, రాము, మల్లేష్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడారంగంలో
## రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి
### రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 12 ( తొలివార్త ):** పాల్వంచలో వరుణ్ స్కేటింగ్ కరాటే అకాడమీని, రిబ్బన్ కట్ చేసి జెండా ఊపి ప్రారంభించిన జిల్లా డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల,శ్రీనివాసరావు, ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ ఏడుకొండలు యాదవ్ ని అభినందించిన ప్రజాప్రతినిధులు,నేటి యువత క్రీడారంగంలో రాణించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాల్వంచ సొసైటీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ పట్టణ పరిధిలోని 45వ డివిజన్ లోని ముజిందర్ ఎస్టేట్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన లివరుణ్ స్కేటింగ్ అండ్ కరాటే అకాడమీని,సోమవారం కొత్వాల ప్రారంభించారు. అకాడమీ డైరెక్టర్ ఏడుకొండలు యాదవ్ ని ప్రజాప్రతినిధులు అభినందించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ చిన్నారులు, యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించడంతో పాటు, శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడములో లికరాటే, స్కేటింగ్ వంటి క్రీడలు ఎంతగానో, ఉపయోగపడతాయని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత కల్పించేలా కృషి చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో లికరాటే కోచ్ తడకమల్ల ప్రణీత్, కార్పొరేటర్లు డాక్టర్ బి.ఎస్ రావు , కొత్వాల విమలాదేవి, బానోత్ బాలునాయక్, దంతెబోయిన నరేష్, సీరపు సుగుణ, ఖమ్మం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ స్కేటింగ్ కోచ్ కె. సురేష్, ప్రముఖ వైద్యులు సునీల్, కిరణ్,ముజిందర్ ఎస్టేట్ యజమాని దీపక్, కరాటే మాస్టర్ డి. వాసు తదితరులు పాల్గొన్నారు.

## మొండికుంట ప్రధాన జాతీయ ఆర్ అండ్ బి రహదారి పై తక్షణమే మరమ్మతులు చేపట్టాలి
### సర్పంచ్ మర్రి సంధ్య మల్లారెడ్డి డిమాండ్



**అశ్వాపురం, అక్టోబర్ 12 ( తొలివార్త ):** మణుగూరు నుంచి కొత్తగూడెం వెళ్లే ప్రధాన రహదారిపై మొండికుంట గ్రామ పరిధిలో ఏర్పడిన భారీ గుంతలకు వారం రోజుల్లో శాశ్వత మరమ్మతులు చేపట్టాలని,లేని పక్షంలో జరిగే ఆందోళనలకు అధికారులు బాధ్యత వహించాల్సి వస్తుందని,ఇదే చివరి హెచ్చరిక అని మొండికుంట గ్రామ పంచాయతీ సర్పంచ్ మర్రి సంధ్య మల్లారెడ్డి అధికారులకు అల్టిమేటం,జారీచేశారు. సోమవారం మొండికుంట గ్రామ పంచాయతీ లో సర్పంచ్ సంధ్య మల్లారెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ గ్రామం లోని ఆర్ అండ్ బి రహదారిపై తాత్కాలికంగా మట్టి పోయడంతో గ్రామస్థులు,ప్రయాణికులు,వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మొండికుంట గ్రామ సర్పంచ్ మర్రి సంధ్య ఆవేదన వ్యక్తం చేశారు. రహదారిపై తక్షణమే నాణ్యమైన మరమ్మతులు చేపట్టి, పూర్తిస్థాయి బీటీ రోడ్డు నిర్మించాలని ఆమె ఆర్ అండ్ బి శాఖ అధికారులను డిమాండ్ చేశారు. వారం రోజుల్లోగా పనులు ప్రారంభించకపోతే ప్రధాన రహదారిని దిగ్బంధించి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. గ్రామం మీదుగా వెళ్లే ప్రధాన రహదారిపై పెద్దపెద్ద గుంతలు ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర,ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్పంచ్ తెలిపారు. గుంతల్లో మట్టి పోయడంతో భారీ వాహనాలు, ఇసుక లారీలు రాకపోకలు సాగించే సమయంలో విపరీతంగా దుమ్ము లేస్తోందన్నారు. ముఖ్యంగా భారీ వాహనాల వెనుక ప్రయాణించే ద్విచక్ర వాహనదారులకు దారి సరిగా కనిపించక ప్రమాదాలు జరిగే పరిస్థితులు నెలకొన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దుమ్ముతో ప్రజలకు అనారోగ్య సమస్యలు కలుగుతున్నాయని, రహదారిపై ఎగసిపడుతున్న దుమ్ము కారణంగా స్థానిక ప్రజలు, దుకాణదారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని మర్రి సంధ్య పేర్కొన్నారు. రహదారి పక్కన నివసించే కుటుంబాలు, వ్యాపారాలు నిర్వహించుకునే వారు దుమ్ము సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజల ప్రాణాలకు, ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్న ఈ సమస్యపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు. తాత్కాలికంగా పంచాయతీ ట్యాంకర్ ను ఉపయోగించి నీళ్లు కొట్టించినా తాత్కాలిక,ఉపశమనమేనని,ఇక సమస్య పరిష్కారానికి ఎదురు చూసే ఓపిక పంచాయితీ సర్పంచ్ గా నాకు,మా గ్రామ పంచాయతీ ప్రజలకు లేదని,అధికారులకు వారం రోజులు గడువు ఇస్తున్నామని,ఆర్ అండ్ బి శాఖ అధికారులు ఇకనైనా నిర్లక్ష్యం వీడి,రహదారిపై శాశ్వత పరిష్కారం చూపాలని సర్పంచ్ మర్రి సంధ్య డిమాండ్ చేశారు. తాత్కాలికంగా మట్టి పోసి చేతులు దులుపుకోవడం కాకుండా,నాణ్యతా ప్రమాణాలతో పూర్తిస్థాయి బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. ఇందుకోసం అధికారులకు వారం రోజుల గడువు ఇస్తున్నట్లు,ప్రకటించారు. గడువులోగా పనులు ప్రారంభించకపోతే గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామస్థులు, తమకు మద్దతుగా నిలిచే ప్రజా సంఘాలతో కలిసి ప్రధాన రహదారిపై ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. అవసరమైతే రహదారిని, దిగ్బంధిస్తామని,అధిక లోడుతో ప్రయాణించే భారీ వాహనాలు,ఇసుక లారీల రాకపోకలను కూడా అడ్డుకుంటామని తెలిపారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి అధికారులు వెంటనే స్పందించాలని, ప్రమాదాలకు తావులేకుండా రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని ఆమె కోరారు. గడువులోగా సమస్య పరిష్కరించకపోతే తలెత్తే ఆందోళనలకు సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి వస్తుందని సర్పంచ్ మర్రి సంధ్య మల్లారెడ్డి స్పష్టం చేశారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న
### జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 12 ( తొలివార్త ):** పినపాక నియోజకవర్గంలోని మణుగూరు మండల కేంద్రంలో ఆదివారం నాడు హనుమాన్ ఫంక్షన్ హాల్ నందు గ్రాడ్యుయేట్ ఎన్నికల, విస్తృతస్థాయి సమావేశం భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. నియోజకవర్గ ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగినది....పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఓటరు నమోదు ప్రక్రియ పై పినపాక నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ ఉద్యమకారులు దిండిగల రాజేందర్ మరియు ఖమ్మం-నల్గొండ-వరంగల్ కంటెస్టెంట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి మరియు ముఖ్య నాయకులతో కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీని విజయతీరాలకు చేర్చే అంశాలను చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ,ఎమ్మెల్యే, రేగా,కాంతారావు, మాట్లాడుతూ, కాంగ్రెస్, ప్రభుత్వాన్ని, ప్రశ్నించడానికి, ప్రజల సమస్యలపై మరింత బలంగా పోరాడటానికి ఈ ఎన్నిక,ఒక,అవకాశంగా, ఉపయోగించుకోవాలి. కాంగ్రెస్ మెడలు వంచడానికి పట్టభద్రుల తీర్పు కీలకం. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రజల అసంతృప్తిని స్పష్టంగా తెలియజేసే అవకాశం ఉంది. కర్రు కాల్చి వాత పెట్టినట్టుగా ప్రజల తీర్పు ఉండాలి. అలా అయితేనే రాబోయే రెండేళ్లు ప్రభుత్వం ప్రజల సమస్యలపై మరింత బాధ్యతగా పనిచేస్తుంది. ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో పట్టభద్రుల వివరాలను సేకరించి, అర్హత ఉన్న వారందరికీ ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించాలి. ఉద్యోగులు, నిరుద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, వ్యాపారులు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగులు, విద్యావంతులందరినీ ఓటరుగా నమోదు చేయించేందుకు కార్యకర్తలు కృషి చేయాలి. ఒక పట్టభద్రుడు కూడా ఓటరు నమోదుకు దూరం కాకుండా ప్రతి కార్యకర్త బాధ్యత తీసుకోవాలి. ఓటరు నమోదు విషయంలో ఇతర పార్టీల కంటే ముందుండాలి. ఎంత ఎక్కువ మంది అర్హులైన పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయిస్తే... అంత బలమైన ప్రజాస్వామ్య, తీర్పును, సాధించగలుగుతాం. ఈ ఎన్నిక కేవలం ఒక ఎమ్మెల్సీని ఎన్నుకునే ఎన్నిక కాదు. తెలంగాణలో రాబోయే రాజకీయ పరిణామాలకు దిశానిర్దేశం చేసే ఎన్నిక. పట్టభద్రులు వేసే ప్రతి ఓటు రాష్ట్రంలో పాలన ఎలా ఉండాలి? ప్రజల సమస్యలపై ప్రభుత్వం ఎలా స్పందించాలి? అనే విషయానికి ఒక సందేశాన్ని ఇస్తుంది. అందుకే ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును, వినియోగించుకోవడంతో పాటు అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడిని ఓటరుగా, నమోదు, చేయించాలి. గ్రామాలు, పట్టణాలు, విద్యాసంస్థలు, కోచింగ్ సెంటర్లు, స్టడీ సర్కిళ్లు, ఉద్యోగుల వర్గాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి. అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు అయ్యేలా చూడాలి. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోయి అధికార పార్టీకి ప్రయోజనం కలగకుండా పట్టభద్రులు ఆలోచించి నిర్ణయం తీసుకునేలా ప్రోత్సహించాల నమోదు ప్రక్రియలో మనం ఎంత ముందుంటే... రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మన విజయం అంత స్పష్టంగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ మండలాల మాజీ అధ్యక్షులు సీనియర్ నాయకులు,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొబైల్ ఫోన్ టవర్ల ద్వారా నెట్వర్క్ అందేలా ప్రత్యేక చొరవ చూపాలని
### ఎంపీడీవో ముత్యాలరావుకు వినతి పత్రం అందజేసిన
### సర్పంచ్ పవన్ కుమార్




**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 12 ( తొలివార్త ):** అశ్వాపురం మండల పరిధిలోని మనుబోతులపాడు (గూడెం) గ్రామపంచాయతీ సర్పంచ్, పోడియం పవన్ కుమార్, మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం, నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అశ్వాపురం మండల ఎంపీడీవో ముత్యాలరావు మరియు మండల డిప్యూటీ తహసిల్దార్ సమ్మయ్య, లకు, మనుబోతుల గూడెం వేములూరు గ్రామాలకు మొబైల్ నెట్వర్క్, టవర్లు జియో మరియు బిఎస్ఎన్ఎల్ ఎయిర్టెల్ నెట్వర్క్ సెల్ఫోన్ కు సంబంధించిన, నెట్ వర్క్, అందేలా టవర్లను ఏర్పాటు చేయాలని, ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరుతూ సర్పంచ్ పోడియం పవన్ కుమార్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ముత్యాలరావు, దృష్టికి సర్పంచ్ పవన్ కుమార్ తెలియజేస్తూ, అడవి ప్రాంతంలో మారుమూల గ్రామాలలో మొబైల్ ఫోన్లకు సరైన సిగ్నల్,అందక, హాస్టల్లో చదువుతున్న విద్యార్థులు గానీ ఉద్యోగాల కొరకు దరఖా దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులు గాని, సరైన సమాచారం తెలియకపోవడం మెసేజ్లు రాకపోవడం ఇబ్బందికరంగా మారిందని ఆయన అన్నారు. గ్రామంలో ఎవరైనా జ్వరాల బారిన,పడ్డ, పొలం పనులు చేస్తున్న వ్యవసాయ రైతులు మరియు కూలీలు పాము,తేలు,లు కాటుకి, ఏదైనా జరగరాని సంఘటనలు జరిగిన ప్రమాదాలకు గురైన ప్రభుత్వ వైద్యాధికారులకు గాని 108 అంబులెన్స్ కి సమాచారం, అందించాలన్న మారుమూల గ్రామాలలో ఉన్న ప్రజలు వాడుతున్న మొబైల్ ఫోన్ లకు సరైన నెట్, వర్క్, సిగ్నల్ అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సర్పంచ్ తెలిపారు. వివిధ శాఖల ప్రభుత్వ అధికారులకు సెల్ ఫోన్ ద్వారా, సమాచారం తెలియపరచాలన్న, అశ్వాపురం మండల కేంద్రానికి గాని లేదా మణుగూరు మండలానికి సుమారు 25 కిలోమీటర్ల మేర మారుమూల గ్రామాలలో అడవి ప్రాంతంలో స్థిరనివాసముగా ఉంటూ జీవనోపాధి చేసుకుని బ్రతుకుచున్న, ప్రజలు తీవ్ర ఇబ్బందులు, పడుతున్నారని సర్పంచ్ పవన్ కుమార్ ఆవేదన,వ్యక్తం,చేస్తున్నారు. అదేవిధంగా, వి బి, జి, రాం,జీ, పథకం, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన,ఆన్లైన్ విధానం, అమలు చేయడం, వలన, పనిచేస్తున్న వంద రోజుల, ఉపాధి హామీ పథకం పనులకు వెళుతున్న కూలీలకు సెల్ ఫోన్ లో, కూలీలకు హాజరు నమోదు, చేయాలన్న, పనిచేసిన కూలీలకు ఫోటో క్యాప్చర్, చేయడం గాని, ఆన్లైన్ డేటా, అప్డేట్, నమోదు చేయడం, అత్యంత అవసరం, కాబట్టి, మను బోతులగూడెం, వేములూరు గ్రామాలలో, కొంత దూర ప్రాంతంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న ప్రదేశంలో నెట్వర్క్ సిగ్నల్ అందకపోవడంతో ఆన్లైన్లో అప్డేట్, చేయాలన్న ఫోటోలు,తీసి క్యాప్చర్ చేయడం సిస్టంలో అప్లోడ్ చేయడం సాధ్యపడట్లేదని అధికారుల దృష్టికి సర్పంచ్, పొడియం, పవన్,కుమార్, తెలియపరిచారు. ఉపాధి హామీ పనులు,చేస్తున్న కాడ, మొబైల్ ఫోన్లకు, సరైన సిగ్నల్ అందక పోవడం వలన వారికి తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని ఉపాధి హామీ కూలీలు ఇబ్బందులు పడుతున్నారని అధికారులకు ఆయన తెలిపారు. దీని, పరిణామాత్మకంగా ఉపాధి హామీ పనుల దైనందున విధి, నిర్వహణలో తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. పనిచేసిన ఉపాధి కూలీలకు సంబంధిత వివరాలు అప్లోడ్ కాకపోవడం వల్ల కూలీలకు వేతనాలు చెల్లింపు,ఆలస్యం,అవుతుందని ఫీల్డ్ అసిస్టెంట్ సంబంధిత ఫీల్డ్ సిబ్బంది అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఆయన తెలిపారు. ఇకనైనా ప్రభుత్వాధికారులు మరియు సంబంధిత టెలికాం శాఖ సెల్ ఫోన్ టవర్లు నెట్వర్క్ సంబంధిత సర్వీస్ ప్రొవైడర్లతో సంప్రదించి తగిన చర్యలు చేపట్టి మనుబోతుల గూడెం వేములూరు గ్రామాల ప్రజలకు ఉపాధి హామీ పనుల కూలీలకు గాని డిజిటల్ సేవలు, అందించే విషయంలో సంబంధిత శాఖ అధికారులు స్పందించి తక్షణమే, మొబైల్ ఫోన్ టవర్లకు నెట్వర్క్ పెంచి, ప్రత్యేకంగా ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకొని సేవలు అందేలా చొరవ చూపాలని మనబోతుల గూడెం గ్రామ సర్పంచ్ పోడియం పవన్ కుమార్ మండల ఎంపీడీవో ను, అదేవిధంగా సంబంధిత శాఖ అధికారులను కోరారు.

## ఢిల్లీలో చేపట్టిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ లో పాల్గొన్న
### తెలంగాణ రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు




**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 12 ( తొలివార్త ):** న్యూఢిల్లీ, కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, పదవి నుండి తొలగాలని రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు,సోమవారం ఢిల్లీలో నిర్వహించిన నిరసన, ర్యాలీ ధర్నా కార్యక్రమంలో తెలంగాణ,ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్,పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన ర్యాలీ, ధర్నాలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఉద్యమానికి తన సంఘీభావాన్ని తెలిపారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అక్రమాలు,జరుగుతున్నాయని, అర్హులైన ఓటర్ల హక్కులకు భంగం కలుగుతోందని కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపిస్తూ ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడాలని, ఓటు హక్కును పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో ఆందోళన నిర్వహించారు. ఏఐసీసీ అధిష్ఠానం పిలుపు మేరకు ఢిల్లీకి చేరుకున్న పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఇల్లందు నియోజకవర్గం ఎమ్మెల్యే కోరం కనకయ్య,లు పార్టీ నాయకులతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటర్ల హక్కుల సాధన లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. జాతీయ స్థాయి, నేతలు తో, ఢిల్లీలో జరిగిన నిరసనలో పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే,పినపాక నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న పాయం వెంకటేశ్వర్లు ఢిల్లీలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుంది. పార్టీ అధిష్ఠానం ఇచ్చిన పిలుపును అనుసరిస్తూ జాతీయ స్థాయిలో నిర్వహించిన నిరసనలో ఆయన పాల్గొని పార్టీ శ్రేణులతో కలిసి తమ నిరసన గళాన్ని వినిపించారు. ఎన్నికల సంఘం తీరుపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఉద్యోగ బాధ్యతల నుండి తొలగించాలని కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే పాయం డిమాండ్‌ను మరోసారి బలంగా వినిపించారు.

తొలివార్త
RNI : TGTEL/25/A0357
ప్రజా గళం మా కలం...
www.tolivaartha.com

మంగళవారం 13 -10 - 2026

# రైతులపై ఇంత వివక్షత ఎలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పోట్ల శ్రీనివాసరావు.**

**మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కిలారు మాధవరావు.**





**కొనిజర్ల అక్టోబర్ 12 ( తొలివార్త ):** రైతులపై ఇంత వివక్షత ఎలా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పోట్ల శ్రీనివాసరావు, కొణిజర్ల మండల మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కిలారు మాధవరావు అన్నారు. పెద్దగోపతి నందు విద్యుత్ సబ్స్టేషన్ ఉన్న కొనిజర్ల రైతులకు 6 గంటలే కరెంటు సప్లై ఇస్తూ పక్కనున్న మధుర నియోజకవర్గంలో చింతకాని బోనకల్లు భద్ర మండలాలకు ఇక్కడి నుండి విద్యుత్తును సప్లై చేసుకుంటూ 24 గంటలు విద్యుత్ పొందుతున్నారు. ఎందుకు వివక్షత ఇక్కడ ఉన్న మంత్రి ఇతర నియోజకవర్గాలకు విద్యుత్ అవసరం లేదనుకుంటున్నారా లేదా కొనిజర్ల మండలంలోని రైతులు రైతులు కాదా? మరి వైరా నియోజకవర్గంలో ఉన్న ఎమ్మెల్యే ఎందుకు స్పందించడం లేదు. విద్యుత్ అధికారులను ప్రశ్నిస్తే సరియైన సమాధానాలు ఇవ్వటం లేదు. ఎందుకు మా మండల రైతులపై ఇంత వివక్షత చూపిస్తున్నారు వర్షాలు లేక రైతులు విలవిలలాడుతుంటే కరెంటు వల్ల ఇంకా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము విద్యుత్ అధికారులు స్పందించి రైతులకు నాణ్యమైన 24 గంటల కరెంటు సప్లై చేయాలని కొనిజర్ల మండల మాజీ అధ్యక్షులు పోట్ల శ్రీనివాసరావు, కొనిజర్ల మండల మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కిలారు మాధవరావు డిమాండ్ చేశారు. లేనిచో అతి త్వరలోనే మండల రైతులతో విద్యుత్ సబ్ స్టేషన్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

# వైరా రైతుల పంటల రక్షణకు అత్యవసర కార్యచరణ ప్రణాళిక ప్రకటించాలి

**చివరి ఆయకట్టు వరకు సాగునీరు ప్రతి గ్రామానికి తాగునీటి భరోసా కల్పించాలి.**

**వైరా నియోజకవర్గానికి ప్రత్యేక కరువు నివారణ**

**సాగునీటి ప్రణాళిక కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం.**

**వినత పత్రం అందించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బానోత్ చంద్రావతి.**



**వైరా అక్టోబర్ 12 ( తొలివార్త ):** రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు ఎల్ నీనో ప్రభావంతో భవిష్యత్తులో తలెత్తే నీటి కొరత ముప్పులు దృష్టిలో ఉంచుకొని వైరా నియోజకవర్గంలోని రైతుల పంటలను గ్రామీణ ప్రజల ప్రయోజనాలను పరిరక్షించేందుకు అత్యవసర కార్యచరణ రూపొందించాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ భానోత్ చంద్రావతి కోరారు. ఈ మేరకు ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్ కు లిఖితపూర్వత వినత పత్రాన్ని ఈమెయిల్ ద్వారా పంపినట్లు తెలిపారు. వైరా కొనిజర్ల ఏన్కూర్ జూలూరుపాడు కారేపల్లి మండలాలలో పంటల పరిస్థితి సాగునీటి అవసరాలు జలాశయాలలో నీటినిలు భూగర్భ జలాల లభ్యత తాగునీటి వనరులపై గ్రామస్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టాలని కోరారు. ముఖ్యంగా సీతారామ ప్రాజెక్ట్ వైరా ప్రాజెక్టుల ద్వారా అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించి చివరి ఆయకట్టు రైతుల వరకు సాగునీరు చేరేలా స్పష్టమైన నీటి విడుదల షెడ్యూల్ ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాల నిర్వాహణ వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా గ్రామాలు తండాలను తాగునీటి సమస్యల నివారణతో పాటు పశుగ్రాసం పశువులకు తాగునీటి లభ్యత పై ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. రైతుల పంటలు ఎండిపోయిన తర్వాత నష్టాన్ని లెక్కించటం కాదు పంటలను కాపాడేందుకు ముందుగానే చర్యల చేపట్టాలి. రైతు కష్టాన్ని గుర్తించి సమస్య తీవ్రతమయ్యే లోపు పరిష్కారం చూపటం ప్రభుత్వ బాధ్యతని డాక్టర్ భానునో చంద్రావతి స్పష్టం చేశారు. పత్రికా కథానాల ప్రకారం అక్టోబర్ 12న జరగాల్సిన కరువు ఎల్ నినో మంత్రుల సమీక్ష వాయిదా పడినట్లు తెలిసిందని తెలిపారు. దీనిపై ప్రభుత్వం స్పష్టత ఎవరితోపాటు తదుపరి సమావేశ తేదీని అధికారికంగా వెంటనే ప్రకటించాలని కోరారు. ఇప్పటివరకు రైతులు విత్తనాలు ఎరువులు కొనుగోలు చేసి నష్టపోకుండా నీటి లభ్యత విద్యుత్ సరఫరా సాగు అనుకూలమైన పంటలు పంటలపై జిల్లాలు మండలాలు గ్రామాల వారిగా లిఖితపూర్వక మధ్యంతర యాసంగి మార్గదర్శకాలను తక్షణమే జారీ చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ నీటిపారుదల విద్యుత్ గ్రామీణ తాగునీటి సరఫరా శాఖలు సమన్వయంతో పనిచేసి స్థానిక సంస్థలను గుర్తించాలని సూచించారు. వాటి పరిష్కారానికి బాధ్యత గల అధికారులు నిర్ణయించి నిర్దిష్ట కాల పరిమితుల చర్యలు చేపట్టాలని కోరారు. సమీక్ష వాయిదా పడవచ్చు రైతుల సమస్యలు ప్రభుత్వ బాధ్యత వాయిదా పడకూడదు ప్రతి గ్రామానికి కార్యాచరణ ఉండాలి ప్రతి శాఖకు బాధ్యత ఉండాలి. ప్రతి రైతుకు భరోసా కలగాలి. తాగునీరు చివరి ఆయకట్టు రైతుకు చేరినప్పుడే ప్రభుత్వ సమీక్షలకు నిజమైన సార్థకత ఉంటుంది అని చంద్రావతి పేర్కొన్నారు. వినత పత్రంపై రెండు జిల్లాల యంత్రాంగం తక్షణమే స్పందించి చేపట్టబోయే చర్యలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. డాక్టర్ బానోత్ చంద్రావతి మాజీ ఎమ్మెల్యే వైరా నియోజవర్గం.

# వినియోగదారుల్లో చైతన్యం కల్పించేందుకు సంఘాలు కృషి చేయాలి

**జిల్లా పౌర సరఫరాల అధికారి టి. వెంకటేష్**







**వలిగొండ అక్టోబర్ 12 ( తొలివార్త ):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి వినియోగదారుల హక్కులు, బాధ్యతలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వినియోగదారుల సంఘాల ప్రతినిధులు కృషి చేయాలని జిల్లా పౌర సరఫరాల అధికారి (డీసీఎస్ఓ) టి. వెంకటేష్ కోరారు. వినియోగదారుల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం అందిస్తామని ఆయన తెలిపారు. సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్‌లోని డీసీఐసీ కార్యాలయంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా వినియోగదారుల సంఘాల సమన్వయ కమిటీ సమావేశం ఎన్‌డీసీసీసీ జిల్లా అధ్యక్షుడు అన్నెబోయిన మట్టయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డీసీఎస్ఓ టి. వెంకటేష్ మాట్లాడుతూ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖల తరఫున సహకారం అందిస్తామని పేర్కొన్నారు. తూనికలు, కొలతల శాఖ జిల్లా అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ వినియోగదారుల సంఘాల ప్రతినిధులు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, వినియోగదారుల హక్కులపై చైతన్యం కల్పించాలని సూచించారు. జిల్లా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తున్న సంఘాల ప్రతినిధులను అభినందించారు. క్యాట్కో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వినియోగదారుల సొసైటీలకు సంక్షేమ నిధి ఏర్పాటు అంశంలో నీతి రిజిస్ట్రేషన్‌పై అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా మాజీ అధ్యక్షుడు ఎరుకల హిమగిరి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు నివాళులర్పించారు. ఈ సమావేశంలో డీసీఐసీ జిల్లా కన్వీనర్లు చింతమల్ల గురవయ్య, పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, కొడారి వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట మనోహర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ అస్మా, ముస్తఫా, జిల్లా సహాయ కార్యదర్శి పసునూరి రాంబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ దువ్వ గీత, మిర్యాలగూడ డివిజన్ కన్వీనర్ సీహెచ్. సాంబశివరావు, చండూరు డివిజన్ కన్వీనర్ గండూరి నర్సింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు జూలూరు వెంకటేశం, తాందారి యాదయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పోచం సోమయ్య, ప్రతినిధులు పి. కవిత, వి. వాణిశ్రీ, సీతారాములు, హరి, పాషా తదితరులు పాల్గొన్నారు.

# కరకట్ట సమస్యపై కలెక్టరేట్ లోని ప్రజావాణిలో

**మత్స్యకార సొసైటీ సభ్యుల ఫిర్యాదు**

**మత్స్యకారులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్**



**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు అక్టోబర్ 12 ( తొలివార్త ):** బూర్గంపాడు మండల కేంద్రంలోని బూర్గంపాడు గ్రామ కొల్లు చెరువు మీదుగా ప్రభుత్వం నిర్మిస్తున్న కరకట్టను తక్షణమే నిలుపుదల చేయాలని లేదా మత్స్యకారులకు పరిహారం చెల్లించి ప్రత్యామ్నాయం చూపించాలని కోరుతూ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం (రిజి. నెం. 6) సభ్యులు ఈరోజు జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. సర్వే నెంబర్ 136 లో ఉన్న కొల్లు చెరువుపై 45 మత్స్యకార కుటుంబాలు ఆధారపడి జీవనం సాగిస్తున్నాయని, చెరువు మీదుగా కరకట్ట నిర్మిస్తే తమ జీవనాధారం పూర్తిగా దెబ్బతింటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చేపల పెంపకానికి, నీటి ప్రవాహానికి ఇబ్బంది కలగకుండా మత్స్యశాఖ అధికారులతో కలిసి సంయుక్త సర్వే చేయాలని, ఉపాధి కోల్పోతున్న కుటుంబాలకు ఫిషరీస్ పాలసీ ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బూర్గంపాడు ఉపసర్పంచ్ గుండె వెంకన్న, మత్స్యకార సొసైటీ అధ్యక్షులు గుండె నరసింహారావు తో పాటు మత్స్యకార సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ప్రజా సమస్యల పరిష్కారానికి వినతి పత్రం



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 12 ( తొలివార్త ): ప్రతి నిధి.** కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పీ విప్ గౌరవ శ్రీ కేపీ. వివేకానంద్ సూచనల మేరకు, 125 – – గాజులరామారం డివిజన్ బీఆర్ఎస్ నాయకులు శ్రీ తెలంగాణ సాయి మరియు కస్తూరి బాలరాజు గారు ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ని కలిసి, డివిజన్ పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులకు సంబంధించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, రహదారుల అభివృద్ధి, పార్కుల పరిరక్షణ తదితర అంశాలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి, క్రింది పనులను త్వరితగతిన చేపట్టాలని కోరారు. ప్రతిపాదించిన అభివృద్ధి పనులు:మహదేవపురం: ఎస్ బ్లాక్, ఎక్స్ బ్లాక్, జె బ్లాక్‌లలో డ్రైనేజీ లైన్లు, హెచ్‌ఎండబ్ల్యూఎస్ నీటి సరఫరా పైప్‌లైన్లు మరియు సీసీ రోడ్ల నిర్మాణం.మల్లారెడ్డి నగర్ ఫేజ్-1 డ్రైనేజీ లైన్ల ఏర్పాటు మరియు సీసీ రోడ్ల నిర్మాణ పనులు. మహదేవపురం: మాంట్రిడ్జ్ స్కూల్ సమీపంలోని పార్కు వెనుక భాగంలో రిటైనింగ్ వాల్ నిర్మాణం.మల్లారెడ్డి నగర్ 60 అడుగుల రోడ్డు.

# ట్రాఫిక్ ఫ్రీ జంక్షన్ గా కుత్బుల్లాపూర్ చౌరస్తా ను తీర్చిదిద్దండి

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్.**



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 12 ( తొలివార్త ):ప్రతి నిధి.** ఈరోజు కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ తో వారి కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశమైన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, రోడ్ల విస్తరణ, సీఎంసీ లో విలీనమైన శివారు మున్సిపాలిటీలలో పారిశుద్ధ నిర్వహణ, అస్తవ్యస్తంగా ఉన్న భూగర్భ డ్రైనేజీ నిర్వహణ వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.కుత్బుల్లాపూర్ మున్సిపల్ చౌరస్తాను ట్రాఫిక్ ఫ్రీ చౌరస్తాగా అభివృద్ధి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలన్నారు. అదేవిధంగా కొత్తగా ఏర్పాటైన సిఎంసి కార్పొరేషన్ లో విలీనమైన శివారు మున్సిపాలిటీల్లో పారిశుద్ధ్య నిర్వహణ, సివరేజ్ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని, ప్రణాళిక బద్ధంగా శివారు సర్కిల్ ల పరిధిలో మౌలిక వసతులను చేపట్టి కొంపల్లి, నిజాంపేట్, దుండిగల్ సర్కిల్ ల లోని అన్నీ ప్ర ప్రాంతాలను అభివృద్ధి పరచాలన్నారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టడంతో పాటు పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన చేపట్టి పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప కమీషనర్ శంకర్ సింగ్, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దుండిగల్ డివిజన్ కె .వి .ఆర్ . వ్యాలీ మెయిన్ రోడ్డులో

## రూ.46 లక్షల సిఎంసీ నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 12 ( తొలివార్త ): ప్రతి నిధి.** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని దుండిగల్ డివిజన్, కె .వి .ఆర్ . వ్యాలీ మెయిన్ రోడ్డులో నెలకొన్న రహదారి సమస్యలను స్థానికులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో, ఆయన ప్రత్యేక చొరవతో సిఎంసీ నిధుల నుంచి రూ.46 లక్షలు మంజూరయ్యాయి.ఈ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు సంగొల్ల మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలోకుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన రహదారి సదుపాయాలు కల్పించడంతో పాటు, దుండిగల్ డివిజన్‌లో మౌలిక వసతులను అభివృద్ధి చేసి, ప్రాంత సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అమరం ముత్యం రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కుల మల్లేష్ యాదవ్, కొలన్ జీవన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కావలి గణేష్, నిజాంపేట్ సర్కిల్ డివిజన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోట్ల విజయ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పిసరి మహేందర్ రెడ్డి, మనోజ్, సురేష్, లక్ష్మారెడ్డి, గురువారెడ్డి, మనోహర్, గోపాల్ పద్మారావు, ఆకుల ప్రేమ్ కుమార్, మల్లంపేట్ ప్రకాష్, రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాల్వపల్లిలో బొడ్డుపల్లి పార్వతమ్మ

## కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భగత్ కుమార్



**గుర్రంపోడు, అక్టోబర్ 12 ( తొలివార్త ):** గుర్రంపోడు మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి పార్వతమ్మ ఇటీవల మృతి చెందడంతో నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆమె నివాసానికి వెళ్లి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ధనుంజయ, మాజీ ఎంపీపీ సామల బొజ్జయ్య, సర్పంచ్ చెవ్వ రమేష్, మాజీ సర్పంచ్ కామల్ల నరసింహ, ఉపేందర్ రెడ్డి, పీఎస్ఎస్ఎస్ వైస్ చైర్మన్ కవెంకన్న గౌడ్, కామల్ల రాములు, వెలుగు శంకర్, దోటి గణేష్, ఉపసర్పంచ్ పర్సనబోయిన వెంకన్న, పర్వత్ రెడ్డి, కొండపల్లి గిరి, పంగ పరమేష్, రవీందర్ రెడ్డి, కుందారపు గిరి, కట్టబోయిన రాంబాబు, సంకటగిరి, వెంకటయ్య, పగిళ్ల భాస్కర్, మామిడి శేఖర్, రమేష్, బొల్లం నరసింహ, బొల్లం నరేష్, నాగరాజు, సుధాకర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్థాయి నుంచి బీఆర్ఎస్

## బలోపేతానికి సమన్వయంతో పనిచేయాలి

**పార్టీ నాయకులు, కార్యకర్తలకు రాష్ట్ర నాయకులు పీజీఆర్ పిలుపు**



**గుర్రంపోడు, అక్టోబర్ 12 ( తొలివార్త ):** బీఆర్ఎస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పీజీఆర్ పిలుపునిచ్చారు. ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో గుర్రంపోడు మండలానికి చెందిన నాయకులు, పార్టీ ఉద్యమకారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పార్టీ ప్రస్తుత పరిస్థితులు, ప్రజా సమస్యలు, కార్యకర్తల పాత్ర, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు అండగా నిలవాలని, గ్రామస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులు నిర్ణయించారు.ఈ సమావేశంలో మండల నాయకులు మునుకుంట్ల రాజేష్ రెడ్డి, వేముల యాదయ్య, చేపూరు మాజీ ఉపసర్పంచ్ సంకటి సందీప్, బీఆర్ఎస్ ఉద్యమకారుడు మారపల్లి యాదయ్య, పుట్టపాక వెంకన్న, కట్టబోయిన అశోక్, పవన్, వినయ్, లాల్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు ఉచిత ఆటో సర్వీస్ సోషల్ వర్కర్ లతీఫ్



**వైరా అక్టోబర్ 12 ( తొలివార్త ):** సిరిపురం కేజీ గ్రామంలో సోషల్ వర్కర్ లతీఫ్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు ఉచిత ఆటో సర్వీస్ నిర్వహిస్తున్నారు. తిరుపురం కేజీ గ్రామానికి చెందిన షేక్ హరీష్మా అనే గర్భిణీ టెస్టుల నిమిత్తం వైరా ప్రవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లి మరల టెస్టులు అనంతరం గర్భిణీ స్త్రీ ఇంటి వద్ద దింపడం జరిగింది. ఈ సందర్భంగా సోషల్ వర్కర్ల చీఫ్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలను వారికి సహాయ సహకారాలు అందిస్తున్నందుకు సంతృప్తిని ఇస్తుందని జన్మనిచ్చే తల్లికి సేవ చేసే అదృష్టాన్ని ఇచ్చినందుకు నాకు ఎంతో సంతోషంగా ఉంది అని పేర్కొన్నారు. అదేవిధంగా సమాజంలో పేద బడుగు బలహీన వర్గాల వారి కోసం సమాజ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కూడా పాటుపడాలని, సమాజ సేవలో ప్రతి ఒక్కరు కూడా ముందు ఉండాలని అందులో భాగంగానే ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతా ఉందని తెలిపారు. సోషల్ వర్కర్ లతీఫ్ ఫోన్ నెంబర్ 9603747878 కి ఫోన్ చేయగలరని తెలిపారు.

## రబీ సాగుపై రైతులకు అవగాహన కల్పించిన రైతు నేస్తం

**వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలి**






**వలిగొండ, అక్టోబర్ 12 ( తొలివార్త ):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సోమవారం రాష్ట్రవ్యాప్తంగా రైతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, రబీ సీజన్‌లో చేపట్టాల్సిన పంటల సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో చోటుచేసుకునే మార్పులు, వాటి ప్రభావం రబీ పంటలపై ఎలా ఉంటుందనే అంశాలను వివరించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగు విధానాలను అనుసరించాలని, పంటల ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలను పాటిస్తూ సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని రైతులకు సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు, వ్యవసాయ శాఖ సూచనల అమలును సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెల్వర్తి గ్రామంలోని రైతు వేదిక ప్రాంగణంలో ఈ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి. జలంధర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చి. అనిత, ఉప సర్పంచ్ బూడిద నాగరాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు దయాకర్, సాయి, కిరణ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి గిరిబాబు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు. రబీ సీజన్‌లో వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పంటల సాగు చేపట్టడం ద్వారా నష్టాలను తగ్గించుకొని మెరుగైన దిగుబడులు సాధించేందుకు రైతులు వ్యవసాయ శాఖ సూచనలను పాటించాలని ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించారు.

## కరువు మండలాల్లో బ్యాంకు రుణాలు వసూలు వాయిదా వేయాలి



**కామేపల్లి అక్టోబర్ 12 ( తొలివార్త ):** ఖమ్మం జిల్లాలో ఏది నీవో ప్రభావంతో అనేక మండలాల్లో కరువు పరిస్థితి నెలకొందని కరువు మండలాల్లో బ్యాంకులు రైతులకు ఇచ్చిన వ్యవసాయ రుణాలు వసూలు వాయిదా వేయాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సీఈవో ఆదిత్య వెంకట్ సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మద్దినేని రమేష్ కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ కామేపల్లి మండలం కారేపల్లి మండలాలలో పదివేల ఎకరాలలో వరి పంట సాగు చేయలేదు అని ఆ రెండు మండలాల్లో తో పాటు ఇతర మండలాల్లో పత్తి దిగుబడి తక్కువ ఉందని కొన్నిచోట్ల పంటలు ఎండిపోయిన నష్టం వాటిల్లిందని బ్యాంకులు రైతులకు ఇచ్చిన వ్యవసాయ రుణాలు దీర్ఘకాలిక రుణాలు వసూలు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు ఇంజం నాగభూషణం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ సేలం సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తొలివార్త
RNI : TGTEL/25/A0357
మంగళవారం 13 -10 - 2026

## చైనా మంజా విక్రయదారులపై కేసులు నమోదు చేయాలని రవీందర్ ముదిరాజు



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 12 ( తొలివార్త ):ప్రతి నిధి.** చైనామాంజ వల్ల రోడ్డుపైన బైక్ పై వెళ్లేవారు గతంలో మెడ తెగి చనిపోయిన సందర్భం గతంలో ఒక మిలిటరీ ఉద్యోగి, ఒక కానిస్టేబుల్, పాదచారులు ప్రమాదానికి గురైన సంఘటనలు చూసాం నిన్ననే జీడిమెట్లలో బిఆర్ రాష్ట్రానికి చెందిన మనీషనే వ్యక్తి తీవ్ర గాయాలతో ఆసుపత్రి పాలయ్యాడు, ఈ సమాచారాన్ని చదివిన వారు ఈ వీడియో చూసినవారు స్థానిక పోలీసులకు సమాచారాన్ని ఇచ్చి ఆ విక్రయించే వారిని చిరునామా చెప్పాలని దీనివల్ల మనం ఇతరుల ప్రాణాలు కాపాడిన వారం అవుతామని రాష్ట్ర ప్రజలకు తెలియపరుస్తూ ఇట్టి విషయమై స్థానిక సర్పంచులు వార్డు మెంబర్లు కౌన్సిలర్లు మహిళా సంఘాలు కాలనీ అధ్యక్ష కార్యదర్శులు చైనా మంజా విక్రయదారులపై కేసులు నమోదు చేయాలని రవీందర్ ముదిరాజు తెలియపరిచారు ఈ కార్యక్రమంలో డీసీఎం రాజు అనిల్ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

## కమ్యూనిటీ భవన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్.**



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 12 ( తొలివార్త ): ప్రతి నిధి.** ఈరోజు 132 – జీడిమెట్ల డివిజన్ వెస్ట్ ఎం.ఎన్.రెడ్డి నగర్ లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అసంపూర్ణంగా నిలిచిపోయిన కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ విషయంపై కాలనీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులను వెంటనే చేపట్టి పనులను త్వరితగతిన పూర్తి చేసి భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, చీఫ్ అడ్వైసర్ రాముడు యాదవ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి క్రిష్ణ పటేల్, కోశాధికారి రాజు, కాలనీ యూత్ అధ్యక్షులు రాజు యాదవ్, కాలనీ వాసులు మురళి, బస్వరాజు, శేఖర్ గౌడ్, నర్సింహ, క్రిష్ణ, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా వేస్తున్నా సి.సి.రోడ్డు ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ కే.జగన్



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 12 ( తొలివార్త ): ప్రతి నిధి.** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని సోమయ్యనగర్ రోడ్డు నెంబర్ 16 లో నూతనంగా వేస్తున్నా సి.సి.రోడ్డు ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ కే.జగన్ అన్న .ఈ కార్యక్రమంలో బస్తీ ప్రెసిడెంట్ తోక యాదగిరి వైస్ ప్రెసిడెంట్ యెడల సతీష్ జనరల్ సెక్రెటరీ వన్నేరు గణేష్ ట్రేసరర్ పోకల్కేర్ మనోజ్ .నరసింహ రెడ్డి బి.ప్రభాకర్ పి.ప్రకాష్ ముదిరాజ్ కుమారస్వామి పెండం మహేష్ కే.ఉదయ్ మెదక్ శాంత తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా త్రిబుల్ ఆర్ రెస్టారెంట్ అండ్ హోటల్

**ప్రముఖ పారిశ్రామికవేత్త రెక్కల గోపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం**








**చౌటుప్పల్, అక్టోబర్ 12 ( తొలివార్త ):** వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా రుచికరమైన శాకాహార,మాంసాహార ఆహార పదార్థాలు అందించడానికి త్రిబుల్ ఆర్ రెస్టారెంట్ అండ్ హోటల్ ప్రాధాన్యత ఇస్తుందని హోటల్ నిర్వాహకులు గోపి మహేష్,గోపి కిరణ్,బండిగారి రాజలింగం తెలిపారు.చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం సమీపం హైదరాబాద్ వైపు రోడ్డులో భారీ త్రిబుల్ ఆర్ రెస్టారెంట్ అండ్ హోటల్ ను సోమవారం ప్రముఖ పారిశ్రామికవేత్త రిక్కల గోపాల్ రెడ్డి తన చేతుల మీదగా ప్రారంభించారు.ఈ సందర్భంగా హోటల్ యజమానులు మాట్లాడుతూ.. దినదిన అభివృద్ధి చెందుతున్న కొయ్యలగూడెం జాతీయ రహదారిపై మంచి హోటల్ రెస్టారెంట్ స్థాపించడం జరిగిందని పేర్కొన్నారు.ఎంతో అనుభవజ్ఞులైన వంట మాస్టర్,స్టార్ హోటల్ ను తలపించేలా డైనింగ్ హాల్స్,విశాలమైన పార్కింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కుటుంబ సమేతంగా భోజనం చేసే విధంగా విశాలమైన హాళ్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.స్టార్ హోటల్ మాదిరిగా ఉన్న త్రిబుల్ ఆర్ లో సాధారణ హోటల్ ధరల్లోనే టిఫిన్స్,భోజనాలు అన్ని రకాల ఆహార పదార్థాలు అందిస్తామని తెలిపారు.నూతన హోటల్ యజమాన్యంను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, ప్రజాప్రతినిధులు,పాల్గొన్నారు.

## 53 ఏళ్ల వయసులోనూ యోగాసనాలతో స్ఫూర్తిగా నిలుస్తున్న కల్లూరి చంద్రయ్య



**శాలిగౌరారం, అక్టోబర్ 12 ( తొలివార్త ):** వయస్సు అనేది యోగా సాధనకు అడ్డంకి కాదని నిరూపిస్తూ 53 ఏళ్ల వయసులోనూ యోగాసనాలు చేస్తూ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారు శాలిగౌరారం మండలానికి కేంద్రానికి చెందిన కల్లూరి చంద్రయ్య. రోజువారీ జీవితంలో యోగాకు ప్రాధాన్యత ఇస్తూ శారీరక చురుకుదనం, మానసిక ప్రశాంతత కోసం నిత్యం సాధన చేస్తున్నారు. ఉదయాన్నే నిద్రలేచి యోగాసనాలు, ప్రాణాయామం చేయడం తన దినచర్యలో భాగమని ఆయన తెలిపారు. యోగా సాధనతో ఆరోగ్యమే మహాభాగ్యం అని, క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల బీపీ, షుగర్ వంటి అనేక అనారోగ్య సమస్యలు దూరమవుతాయని ఆయన పేర్కొన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి యోగాను అలవర్చుకోవాలని, దీనివల్ల శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని సూచిస్తున్నారు. చంద్రయ్య చేస్తున్న యోగా సాధన స్థానికులకు స్ఫూర్తిగా నిలుస్తోందని, ఆయనను పలువురు అభినందిస్తున్నారు.

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేకనే

**గురివింద చందంగా బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రేగా మాటలు**

**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురం రవి ముదిరాజ్**





**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 12 ( తొలివార్త ):** మణుగూరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగినటువంటి విలేకరుల సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కురం రవి ముదిరాజ్ మాట్లాడుతూ.. పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మాట్లాడే తీరు గురివింద తన కింద నలుపు ఎరగనట్లు ఉందని,గతఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచి అధికార దాహం తో కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని మోసం చేసి బిఆర్ఎస్ పార్టీ లో చేరి నువ్వు, నీ, నీతులు చెప్తున్నావు, నీవు, నీ అనుచరులు, కలిసి, చేసిన ఇసుక దందాలు, భూ దందాలు చేసిన సంగతి నియోజకవర్గ ప్రజలకు తెలియదా ఇప్పుడు ఏ ఐ, టెక్నాలజీ తో ఒక ఫోటో పెట్టి డ్రామాలాడుతున్నారని ప్రజలు అంత పిచ్చివాళ్ళు కాదని మీరు తీసిన ఫోటోలోని ఆటోలు, బైక్ లు అప్పటి నుంచి అక్కడే ఉన్నాయా, రోడ్ల గురించి మాట్లాడే మీరు ఎన్ని రోడ్లు పోశారు ఎంత అభివృద్ధి చేశారో నియోజకవర్గ ప్రజలకు తెలుసు అని మా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేపిస్తూ పినపాక నియోజకవర్గ సమస్యలను ఎప్పటికప్పుడు మంత్రులు, దృష్టికి,మరియు, ముఖ్యమంత్రి, రేవంత్,రెడ్డి, దృష్టికి,తీసుకువెళ్లి, పరిష్కరిస్తున్నారని ఉమ్మడి ఖమ్మంజిల్లా మంత్రులు పినపాక నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో సహకరిస్తున్నారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు అభివృద్ధిని చూసి ఓర్వలేక దుష్ప్రచారాలు చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మీకు ప్రజలు, కర్రు కాల్చి మళ్లీ వాత పెడతారని తగిన బుద్ధి చెబుతారని మంత్రులను విమర్శించే అర్హత మీకు లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో శివాలయం గుడి చైర్మన్ కూచిపూడి బాబు, చింతల కృష్ణ, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు పోడుతూరి రవి, ఎస్కే అబ్దుల్లా, బత్తుల శ్రీను, చప్పిడి సుబ్రహ్మణ్యం, పోడుతూరి నానాజీ, దేశబోయిన లవ కుమార్, గనిబోయిన నాగేశ్వరావు, బిన్ని, ఏలియా, పోడుతూరి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన అక్షర పోరాటం చేసిన షోయబుల్లాఖాన్‌కు ఘన నివాళి

**రవీంద్రభారతిలో ఘనంగా షోయబుల్లాఖాన్ జయంతి వేడుకలు**

**సాహితీ మూర్తుల సేవలను స్మరించుకుంటూ ప్రజలకు సేవ చేయాలి: తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి**






**హైదరాబాద్ అక్టోబర్ 12 ( తొలివార్త ):** తెలంగాణ పోరాట యోధుడు, పత్రికా సంపాదకుడు షోయబుల్లాఖాన్ జయంతి వేడుకలు రవీంద్రభారతిలోని సాహితీ కుటీరంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఐక్య అకాడమీ, తెలుగు భాష చైతన్య సమితి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు సాహితీవేత్తలు, రచయితలు, జర్నలిస్టులు, కవులు, కళాకారులు పాల్గొని షోయబుల్లాఖాన్ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షత వహించిన తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి మాట్లాడుతూ, సమాజానికి విశేష సేవలందించిన సాహితీ మూర్తుల జయంతులను నిర్వహించడం ద్వారా వారి జీవితాలు, ఆశయాలు, సాహితీ సేవలను నేటి తరానికి పరిచయం చేయవచ్చని అన్నారు. మహనీయుల సేవలను స్మరించుకోవడమే కాకుండా, వారి స్ఫూర్తితో ప్రజలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాహిత్య అకాడమీ క్రమం తప్పకుండా సాహితీమూర్తుల జయంతి కార్యక్రమాలను నిర్వహిస్తోందని, ఈ కార్యక్రమాలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ రియాజ్ మాట్లాడుతూ, షోయబుల్లాఖాన్ ప్రజల పక్షాన నిలిచి, అధికార దుర్వినియోగం, భూస్వామ్య వ్యవస్థ, నిజాం పాలనకు వ్యతిరేకంగా తన కలం ద్వారా పోరాటం చేసిన ధీశాలి అని కొనియాడారు. ఖమ్మం జిల్లాలో జన్మించిన షోయబుల్లాఖాన్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించి, ప్రజా సమస్యలపై నిర్భయంగా వార్తలు రాశారని గుర్తుచేశారు. ప్రజల హక్కుల కోసం తన రచనలను ఆయుధంగా మలుచుకున్నందుకే ఆయన హత్యకు గురయ్యారని పేర్కొన్నారు. సమాజంలో ధనిక, పేద వర్గాల మధ్య అసమానతలు ఉన్నప్పటికీ, అణగారిన ప్రజల పక్షాన నిలిచి పోరాడిన వారే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారని డాక్టర్ రియాజ్ అన్నారు. షోయబుల్లాఖాన్‌తో పాటు నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన జమలాపురం కేశవరావు, షేక్ బందగీ, బత్తిని మొగిలయ్య వంటి పోరాట యోధులను స్మరించుకోవడం నేటి తరానికి ఎంతో అవసరమని తెలిపారు. చిన్న వయసులోనే ప్రజా సమస్యలపై తనదైన ముద్ర వేసిన షోయబుల్లాఖాన్, విలువలతో కూడిన జర్నలిజానికి ప్రతీకగా నిలిచారని వక్తలు పేర్కొన్నారు. ప్రజల గొంతుకగా నిలిచిన ఆయన జీవితం, సమాజం పట్ల బాధ్యతతో పనిచేసే ప్రతి జర్నలిస్టుకు స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో బడే సాబ్ సభా సమన్వయం నిర్వహించగా, రాధాకుసుమ కవి స్మరణ చేశారు. పలువురు రచయితలు, జర్నలిస్టులు, కవులు, కళాకారులు పాల్గొని సభను విజయవంతం చేశారు. షోయబుల్లాఖాన్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యలపై అక్షర పోరాటం చేయాలని ఈ సందర్భంగా వక్తలు పిలుపునిచ్చారు.

## కలం కవాతు రచయిత కట్టెల కి సన్మానం



**చౌటుప్పల్ అక్టోబర్ 12 ( తొలివార్త ):** చౌటుప్పల్ కోర్ట్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలం కవాతు పుస్తక రచయిత కట్టెల లింగస్వామిని ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఉద్యమకారుడు, రచయిత కట్టెల లింగస్వామి కలం కవాతు పుస్తక రచన ద్వారా సామాజిక సమస్యలను ఎప్పటికప్పుడు ఎత్తిచూపుతూ, ప్రజలను చైతన్య పరుస్తున్నారు. అనేక సామాజిక ఉద్యమాల్లో ముందుండే కట్టెల లింగస్వామి మున్ముందు గొప్ప గొప్ప కవితలు ఆవిష్కరించాలని బార్ అసోసియేషన్ సభ్యులు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాడూరు పరమేష్, ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు పిట్టల భిక్షమయ్య, జాయింట్ సెక్రెటరీ మక్తాల నరసింహ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పిల్లలమర్రి కిరణ్, జ్యోతి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఊడుగు శ్రీనివాస్ గౌడ్, బాల్యం వెంకటాచలపతి, సీనియర్ న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, గా = బిక్షపతి, బడుగు శ్రీకాంత్, చామట్ల జంగయ్య, పాల పరమేశ, జక్కర్తి శేఖర్, జిల్లా రమేష్, పిట్టల భరత్, శ్రీకాంత్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా వ్యక్తి మృతి



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 12 ( తొలివార్త ):** కరకగూడెం మండలంలోని, కలవల నాగారం గ్రామానికి చెందిన గిరిజన యువకుడు బాదావత్ రవిచంద్ర, అనుమానాస్పదంగా మృతి చెందాడు. గుర్తుతెలియని వ్యక్తులు బెల్టుతో గొంతు నులిమి హత్య చేసినట్లుగా సమాచారం, రవిచంద్ర మెడకు బెల్టు బిగించినట్లుగా అగుపడుతుంది. అని ఆయన మృతికి కారుకులను వెంటనే పట్టుకుని, చట్టబద్ధంగా,కఠినంగా శిక్షించాలని మండలంలోని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

## రైతువేదికల్లో రబీ సాగుపై వీడియో కాన్ఫరెన్స్..



**అక్టోబర్ 12 ( తొలివార్త ):** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని తాళ్ళసింగారం, మిర్యాల,దిర్శనపల్లి రైతు వేదికల్లో రైతుల కోసం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులను ఉద్దేశించి మాట్లాడారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చరవాణి ద్వారా రైతులకు సందేశాన్ని అందించి తగిన సూచనలు చేశారు.ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావంతో సంభవించే పరిణామాలు రాబోయే రవి సీజన్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు దిశా నిర్దేశం చేశారు. వాతావరణ పరిస్థితిలకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని,నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో సాగు చేయగల పంటలను వేయాలని, వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా తగు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎంఏ భారతి, తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత,మండల వ్యవసాయ అధికారి సైదా నాయక్,ఏ ఈ (ఎలక్ట్రికల్) ప్రణయ్ కుమార్ సర్పంచులు జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్ గుబులోత్ కృష్ణ నాయక్ ఏ ఈ ఓ లు జానయ్య, సాయిప్రసాద్,పావని, పంచాయతీ కార్యదర్శులు,సెర్ఫ్ సిబ్బంది, ఆయా రైతు వేదికల పరిధిలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి లో 2 దరఖాస్తులు..



**నూతనకల్, అక్టోబర్ 12 ( తొలివార్త ):** ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రతి సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం రెండు దరఖాస్తులు వచ్చినట్లు మండల అభివృద్ధి అధికారి సునీత తెలిపారు. ఒకటి రెవెన్యూ కు సంబంధించి, మరొకటి ఐకెపి కి సంబంధించినవి రెండు దరఖాస్తులు వచ్చినట్లు వాటిని ఆయా శాఖల అధికారులకు అందజేసినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో , ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ మర్రి సంధ్య మల్లారెడ్డి నివాసంలో కామ్రేడ్ విమలక్కకు ఘన సన్మానం



**అశ్వాపురం, అక్టోబర్ 12 ( తొలివార్త ):** అశ్వాపురం మండలంలో బహుజన బతుకమ్మ సంబరాల్లో భాగంగా మల్లెలమడుగు గ్రామానికి విచ్చేసిన ఉభయ తెలుగు రాష్ట్రాల అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య గౌరవాధ్యక్షురాలు కామ్రేడ్ విమలక్క మొండికుంట గ్రామ సర్పంచ్ మర్రి సంధ్య మల్లారెడ్డి నివాసంలో బస చేశారు. ఈ విషయం తెలుసుకున్న విమలక్క అభిమానులు సోమవారం ఉదయాన్నే సర్పంచ్ సంధ్య మల్లారెడ్డి నివాసానికి చేరుకుని కామ్రేడ్ విమలక్కను,మర్యాదపూర్వంగా కలుసుకునేందుకు ఆసక్తి చూపారు.విమలక్కతో ఆప్యాయంగా మాటామంతీ జరిపేందుకు, ఆమెతో ఫోటోలు దిగేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో సర్పంచ్ మరి సంధ్య మల్లారెడ్డి నివాసం వద్ద సందడి వాతావరణం నెలకొంది. అభిమానులు ఆమెను పలకరిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు.తమ ఇంట ఆతిథ్యం స్వీకరించిన కామ్రేడ్ విమలక్కను మొండికుంట సర్పంచ్ మర్రి సంధ్య మల్లారెడ్డి దంపతులు శాలువా కప్పి ఘనంగా,సత్కరించారు.తెలంగాణ సంప్రదాయానికి ప్రతీకగా తమ ఇంటికి వచ్చిన ఆడబిడ్డకు చీర,సారె అందజేసి తమ,అభిమానాన్ని,ఆత్మీయతను చాటుకున్నారు. బహుజన బతుకమ్మ వేడుకల నేపథ్యంలో విమలక్క మల్లెలమడుగు గ్రామానికి రావడం, మొండికుంట సర్పంచ్ నివాసంలో బస చేయడంతో స్థానిక అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది.ఉదయం నుంచే అభిమానులు ఆమెను కలుసుకునేందుకు తరలిరావడంతో సర్పంచ్ నివాసం వద్ద సందడి వాతావరణం నెలకొంది.

## కల్తీ కల్లు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు!

**కల్లు లైసెన్సుదారులకు ఎక్సైజ్ అధికారుల హెచ్చరిక**




**నందికొట్కూరు, అక్టోబర్ 12 ( తొలివార్త ):** కల్తీ కల్లు విక్రయిస్తే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని నందికొట్కూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు. నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సాధు రవికుమార్ ఆదేశాల మేరకు సోమవారం నందికొట్కూరు ఎక్సైజ్ స్టేషన్‌లో కల్లు సొసైటీ ప్రతినిధులు, లైసెన్సుదారులతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు.

**నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి**

నందికొట్కూరు, పగిడ్యాల, జూపాడుబంగ్లా, మిడ్తూరు మండలాల పరిధిలోని కల్లు సొసైటీలు, కల్లు అంగళ్ల లైసెన్సుదారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కల్తీ నివారణలో భాగంగా కల్లులో ఎలాంటి పదార్థాలు కలపకూడదని అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కేటాయించిన ఈత చెట్ల నుంచే కల్లును సేకరించి విక్రయించాలని సూచించారు.

**హద్దులు దాటితే చర్యలు**

లైసెన్సుల్లో పేర్కొన్న హద్దుల పరిధిలోనే కల్లు అంగళ్లను నిర్వహించాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని కల్తీకి తావులేకుండా వ్యాపారాలు నిర్వహించాలని లైసెన్సుదారులకు సూచించారు. ఈ సమావేశంలో నందికొట్కూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రామాంజనేయులు, సబ్ ఇన్‌స్పెక్టర్ భాష్యం శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ శేఖరయ్య నాయకుడు పాల్గొన్నారు.

# విజయవాడ ఉత్సవ్ 2.0

**కళాకారుల ప్రదర్శనలకు ప్రజలు ఫిదా**

**2.0 విజయవాడలో కృష్ణా నదీ తీరాన పున్నమి ఘాట్ వేదికగా విజయవాడ ఉత్సవ్ 2.0 అట్టహాసంగా ప్రారంభమైంది**

**పున్నమి ఘాట్‌లో విజయవాడ ఉత్సవ్ 2.0**



కృష్ణాతీరాన బాణసంచా వెలుగులు వేదికలపై కళాకారుల హోరెత్తించే ప్రదర్శనలు ఎటుచూసినా ఉత్సాహం అడుగడుగునా ఆనందోత్సాహాలు! ఇలా విజయవాడ నగరం ఉత్సవాల హోరులో మునిగిపోయింది. కృష్ణానది తీరం నుంచి సింగ్‌నగర్ వరకు సంబరాల జోష్ మిన్నంటింది. అంగరంగ వైభవంగా ప్రారంభమైన విజయవాడ ఉత్సవ్-2 నగరవాసుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. బాణసంచా కాంతులు, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలతో బెజవాడ పండుగ శోభను సంతరించుకుంది. కళాకారుల ఆటపాటలకు నగరవాసులు ఫిదా అయ్యారు. ఉత్సవాల జోరుతో విజయవాడ ఊగిపోయింది.విజయవాడలో కృష్ణా నదీ తీరాన పున్నమి ఘాట్ వేదికగా విజయవాడ ఉత్సవ్ 2.0 అట్టహాసంగా ప్రారంభమైంది. సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం, పర్యాటక శాఖ సహకారంతో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చొరవతో నిర్వహిస్తున్న వేడుకలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు. హోంమంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి, కల్చరల్ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ తేజస్వి సహా పలువురు నగర ప్రముఖులు ఉత్సవ్‌లో భాగమయ్యారు.సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారంతో విజయవాడ ఉత్సవ్ వేడుకలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందే స్థాయికి చేరుతున్నాయని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ వేడుకలకు విజయవాడ ప్రజలే అసలైన బ్రాండ్ అంబాసిడర్లని, స్థానిక కళాకారులు, యువతలోని ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇలాంటి వేదికలు ఎంతో ఎంతో అవసరమని చెప్పారు. కృష్ణమ్మ పరవళ్లు, దుర్గమ్మ ఆశీస్సులతో విజయవాడ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయయని హోంమంత్రి అనిత కొనియాడారు. విజయవాడ ఆతిథ్యం, సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక వైభవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పడమే ఉత్సవ్ ప్రధాన లక్ష్యమని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. విజయవాడ ఉత్సవ్‌పై ప్రధాని నరేంద్ర మోదీ రాసిన లేఖను అవార్డుగా భావిస్తున్నామన్నారు.పున్నమి ఘాట్ సహా విజయవాడ సింగ్ నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో తొలిరోజు నిర్వహించిన కార్యక్రమాలు అదరహో అనిపించాయి. దేశంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు తమ ప్రదర్శనలతో ప్రేక్షకులను కట్టిపడేశారు. ఒకదానిని మించి మరొకటి అనేలా సాగిన ప్రదర్శనలు ఆద్యంతం ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఉత్సవాల్లో కుటుంబ సమేతంగా విచ్చేసిన నగరవాసులు కళాకారుల ప్రదర్శనలు వీక్షించి మైమరచిపోయారు. సింగ్‌నగర్‌లో కామ్రేడ్ కళ్యాణ్ చిత్ర బృందం సందడి చేసింది. విజయోత్సవ సభను ఉత్సవాల్లో భాగంగా నిర్వహించింది. అనంతరం ప్రముఖ గాయని గీతా మాధురి లైవ్ కాన్సర్ట్ నగర వాసులను ఉర్రూతలూగించింది. మాస్ పాటలతో స్టేడియం దద్దరిల్లింది.దసరా సెలవులు కావడంతో ఇతర ప్రాంతాల నుంచి నగరానికి వచ్చిన నగర వాసులంతా కుటుంబ సమేతంగా విజయవాడ ఉత్సవాలకు హాజరై ఆద్యంతం ప్రదర్శనలను ఆస్వాదించారు. విజయవాడ ఉత్సవ్ మొదటి సీజన్‌కు మించి రెండవ సీజన్ ఉందని ప్రదర్శనలు ఒకదానిని మించి మరొకటి ఉన్నాయంటూ నగర వాసులు కేరింతలు కొట్టారు.

# చదువుకున్న వాళ్లు ఓటేయకపోతే అనర్హులే అందలమెక్కుతారు: దాసోజు శ్రవణ్

**పట్టభద్రులు ఓటింగ్‌పై నిర్లిప్తత వీడాలన్న దాసోజు శ్రవణ్**

**చరిత్రలో గొప్ప మార్పులు యువత భాగస్వామ్యంతోనే సాధ్యమయ్యాయని వ్యాఖ్య**

**గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించామని వెల్లడి**




విద్యావంతులు, యువత రాజకీయాల పట్ల, ఓటింగ్ పట్ల నిర్లిప్తంగా ఉండటం సమాజానికి అత్యంత నష్టదాయకమని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ ఆందోళన వ్యక్తం చేశారు. చదువుకున్న వారు ఎన్నికల రోజును కేవలం సెలవుదినంగా భావిస్తే, అనర్హులు అందలమెక్కుతారని ఆయన హెచ్చరించారు. హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో సోమాజిగూడలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ కార్పొరేటర్ మహేశ్ యాదవ్, బీఆర్ఎస్వీ నేత మధుకర్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి శ్రవణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "చరిత్రలో ఏ గొప్ప విప్లవాత్మక మార్పు అయినా యువత భాగస్వామ్యంతోనే సాధ్యమైంది" అని అన్నారు. గత ఎన్నికల్లో ఖైరతాబాద్ వంటి కీలక నియోజకవర్గంలో కేవలం 8 వేల గ్రాడ్యుయేట్ ఓట్లు మాత్రమే నమోదు కావడం విచారకరమని పేర్కొన్నారు. అర్హులైన పట్టభద్రులందరూ ఫారం 18 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేటీఆర్ నాయకత్వంలో దాదాపు 20 లక్షల ప్రైవేట్ ఉద్యోగాలు సృష్టించామని శ్రవణ్ తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీని నెరవేర్చడంలో విఫలమైందని, హైదరాబాద్ ప్రతిష్టను దెబ్బతీస్తోందని ఆయన ఆరోపించారు.

# రహదారి విస్తరణకు రూ.కోట్లు విలువైన స్థలం ఇస్తున్న నటుడు బాలకృష్ణ

**హెచ్‌సిటీ ప్రాజెక్ట్ రద్దు కావడంతో ప్రత్యామ్నాయ ప్రాజెక్టులో భాగంగా ఎలివేటెడ్ కారిడార్‌ను తెరపైకి తెచ్చారు**

**కూడలి అభివృద్ధికి నివాసంలోని స్థలం ఇచ్చేందుకు బాలకృష్ణ అంగీకరించారు.**



నగరంలోని కేబీఆర్ పార్కు చుట్టూ రూ.1,090 కోట్ల వ్యయంతో చేపట్టాలనుకున్న హెచ్‌సిటీ ప్రాజెక్ట్ రద్దు కావడంతో ప్రత్యామ్నాయ ప్రాజెక్టులో భాగంగా ఎలివేటెడ్ కారిడార్‌ను తెరపైకి తెచ్చారు. దాదాపు అంతే వ్యయంతో నాగార్జున సర్కిల్ ఎగువ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు 4.3 కిలోమీటర్ల మేర ఎలివేటెడ్ కారిడార్ నిర్మించనున్నట్లు అధికారులు ప్రకటించారు. ఇందులో భాగంగా భూసేకరణ చేపట్టి పలు జంక్షన్లను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించారు.ఆయా కూడళ్ల అభివృద్ధికి అవసరమైన భూసేకరణకు నటుడు, టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, శబ్దాలయా స్టూడియో అధినేత శ్యాంప్రసాద్‌రెడ్డి, భవ్య నిర్మాణ సంస్థ అధినేత ఆనంద్‌ప్రసాద్ అంగీకరించారు. శబ్దాలయా స్టూడియో, ప్రసాద్ ల్యాబ్, కేబీఆర్ పార్కు ప్రధాన గేటు మార్గంలో జంక్షన్‌ను అభివృద్ధి చేయనున్నారు. దీనికి శబ్దాలయ స్థలం 608 గజాలు అవసరమని గుర్తించారు. దాదాపు దాని విలువ రూ.30.40 కోట్లు విలువ ఉంటుందని అంచనా వేస్తున్నారు. టీడీఆర్‌కు శబ్దాలయ సంస్థ అంగీకరించింది.ఫిల్మ్‌నగర్ జంక్షన్‌ను అభివృద్ధి చేయాలంటే భవ్య కన్‌స్ట్రక్షన్స్ సంస్థకు చెందిన 341.33 చ.గజాలు సేకరించాల్సి ఉంటుంది. ఈ స్థలం ఇచ్చేందుకు సంస్థ యజమాని ఆనంద్‌ప్రసాద్ అంగీకరించడంతో ప్రధాన జంక్షన్ అభివృద్ధికి మార్గం సుగమం అయ్యింది. బంజారాహిల్స్ నుంచి హైటెక్‌సిటీ వైపు వెళ్లేందుకు రోడ్డు నంబరు 45 కూడలి కీలకం. ఇక్కడే సినీ నటుడు బాలకృష్ణ నివాసం ఉంది. ఈ కూడలి అభివృద్ధికి బాలకృష్ణ నివాసంలో 862.77 చ.గజాల స్థలం సేకరించాలని నిర్ణయించారు. దీనికి బాలకృష్ణ అంగీకరించారని అధికారులు వెల్లడించారు. ఈ స్థలాన్ని తీసుకోవడం ద్వారా బాలకృష్ణ కూడా అక్కడి నుంచి నివాసం మార్చుతారని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఆ ఇంటితో ఆయనకు సెంటిమెంట్ ఉన్నట్లు పార్టీ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. గతంలో ఎన్టీఆర్ ఇక్కడే అభిమానులను కలిసే వారని గుర్తు చేసుకుంటున్నారు.కేబీఆర్ పార్కు చుట్టూ పైవంతెనలు కట్టాలని 2016లో గత బీఆర్ఎస్ సర్కారు పనులను పూనుకుంది. పర్యావరణ ప్రేమికులు నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్, కోర్టులను ఆశ్రయించడంతో సర్కారు ఈ ప్రాజెక్టును పక్కన పెట్టింది. అనంతరం అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం డిజైన్లు మార్చి పనులు చేపట్టాలని భావించింది. దీంతో మళ్లీ వాకర్స్ అసోసియేషన్లు కోర్టులను ఆశ్రయించాయి. సుప్రీంకోర్టులో ప్రస్తుతం పార్కులోని చెట్ల తొలగింపునకు సంబంధించిన కేసు ఇప్పటికీ విచారణలో ఉంది. మరోవైపు భూసేకరణకు అవసరమైన ఆస్తుల సేకరణ అధికారులకు పెద్ద సవాలుగా మారింది.రద్దయిన ప్రాజెక్టుకు బదులుగా పంజాగుట్ట నుంచి జూబ్లీ చెక్‌పోస్టు వరకు ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మిస్తామని జీహెచ్‌ఎంసీ తెలిపింది. ఈ నిర్ణయంపైనా పలు ప్రశ్నలు రేకెత్తుతున్నాయి. తవ్విన గుంతలు, కట్టిన పిల్లర్లను ఏం చేయాలో తెలియక కారిడార్‌ను నిర్మిస్తున్నారా లేక కేవలం కాంట్రాక్టర్‌కు పని కల్పించడం కోసం చేపట్టాలనుకున్నారా అని వాహనదారులు ప్రశ్నలతో విరుచుకుపడుతున్నారు.

# ఇంద్రకీలాద్రిపై గాయత్రీ దేవి దర్శనం

**తొలిరోజు లక్ష మంది పైగా భక్తులు**

**విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై దసరా నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి**

**రెండో రోజు అమ్మవారు గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు**



విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై దసరా నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. రెండో రోజు అమ్మవారు గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. గాయత్రిని మించిన మంత్రం లేదు, తల్లిని మించిన దైవం లేదని శాస్త్రాలు చెబుతున్నాయి. గానం చేసిన వారిని కాపాడుతుంది కనుక ఈ మంత్రానికి గాయత్రి అనే పేరు. గాయత్రీదేవి వేదమాత. అన్ని మంత్రాలకు మూలశక్తి. అమ్మవారి దర్శనం కోసం తెల్లవారుజామున 4 గంటల నుంచే భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఉచితంగా అన్ని క్యూలైన్లలో నుంచి భక్తులకు అనుమతి ఇస్తున్నారు. తొలి రోజు అమ్మవారిని లక్షమందికిపైగా భక్తులు దర్శించుకున్నారు.దుర్గనవరాత్రుల ఉత్సవ అధికారి ఆజాద్‌పై వేటు పడింది. తొలి రోజు దర్శనాల సమయంలో వీవీఐపీల పట్ల అలక్ష్యం చేసినట్లు సీఎంవోకు ఫిర్యాదు అందింది. దీంతో ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. ఆయన స్థానంలో ఉత్సవ అధికారిగా త్రినేదరావును నియమించారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో రెండో రోజైన నేడు గాయత్రీ దేవి అలంకారంలో దర్శనమిస్తున్న దుర్గమ్మను విశాఖ ఎంపీ భరత్ దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అధికారులు స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్థిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఎంపీ భరత్ తెలిపారు.సకల మంత్రాలకూ మూలశక్తి, వేదమాత అయిన గాయత్రి దేవి రూపంలో అమ్మవారు దర్శనమిచ్చే రోజున, వేద విద్యను అభ్యసిస్తున్న వటువులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఇంద్రకీలాద్రిపై ఒకేసారి పదుల సంఖ్యలో బాలలు తమ గురువులతో కలసి జగన్మాతను దర్శించుకోవడం ఒక అద్భుతమైన, ఆధ్యాత్మిక దృశ్యం ఆవిష్కృతమైంది. వేదమాత సన్నిధిలో వేద బాలలు ముత్యాల హారాలు, దివ్య ఆభరణాలతో ప్రకాశించే గాయత్రి దేవిని దర్శించుకోవడానికి సాంప్రదాయ వస్త్రధారణలో తరలివచ్చారు. లోకకల్యాణం కోసం, హైందవ సంస్కృతిని కాపాడటం కోసం చిన్న వయసులోనే లౌకిక సుఖాలను పక్కనబెట్టి, గురుకులాల్లో క్రమశిక్షణతో వేదాలను నేర్చుకుంటున్న ఈ బాలల రాకతో ఆలయ ప్రాంగణం మరింత ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. అమ్మవారి సన్నిధిలో ఈ బాలలు ఏకస్వరంతో, స్పష్టమైన ఉచ్చారణతో వేదాలు పఠించారు.

# మెట్రో-ఆర్టీసీ కామన్ కార్డ్ ధరలపై పునరాలోచన

**సమీక్షకు తెలంగాణ సర్కార్ నిర్ణయం**

**విమర్శలతో వెనక్కి తగ్గిన తెలంగాణ ప్రభుత్వం**

**మెట్రో-ఆర్టీసీ కామన్ కార్డ్ ధరల పునఃసమీక్షకు నిర్ణయం**

**ప్రస్తుత నెలవారీ ఛార్జి రూ.8,500గా ఉండటంపై అభ్యంతరాలు**

**సామాన్యులకు అందుబాటులోకి తెస్తామన్న మంత్రి పొన్నం ప్రభాకర్**

**త్వరలో అధికారులతో సమావేశమై తుది నిర్ణయం**



హైదరాబాద్‌లో మెట్రో రైలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణానికి ఇటీవల ప్రవేశపెట్టిన 'కామన్ మొబిలిటీ కార్డ్' ధరలపై తెలంగాణ ప్రభుత్వం పునరాలోచనలో పడింది. నెలవారీ పాస్ ధర రూ.8,500గా నిర్ణయించడంపై ప్రయాణికుల నుంచి తీవ్ర విమర్శలు రావడంతో, ఛార్జీలను సమీక్షించాలని సర్కార్ నిర్ణయించింది. సామాన్యులకు అందుబాటులో ఉండేలా ధరలను మార్చేందుకు కసరత్తు చేస్తున్నట్లు ప్రకటించింది.అక్టోబర్ 2న ఈ కామన్ కార్డ్‌ను ప్రారంభించారు. అయితే, దీని ధరలు సామాన్యులకు పెనుభారంగా ఉన్నాయన్న అభిప్రాయాలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచన మేరకు ఛార్జీల సమీక్షకు నిర్ణయం తీసుకున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం తెలిపారు. త్వరలోనే ఉన్నతాధికారులతో సమావేశమై, ధరలను తగ్గించే విషయంపై చర్చిస్తామని ఆయన వెల్లడించారు.ప్రస్తుత నిబంధనల ప్రకారం, రోజువారీ పాస్ ధర రూ.400, నెలవారీ పాస్ ధర రూ.8,500గా ఉంది. నెలవారీ పాస్‌లో మెట్రోకు రూ.7,000, ఆర్టీసీకి రూ.1,500గా విభజించారు. కార్డు తీసుకునేటప్పుడు రూ.100 రిఫండబుల్ డిపాజిట్ కూడా చెల్లించాలి. అధికారులతో జరగబోయే సమావేశం తర్వాత కొత్త ధరలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అయితే, సమీక్ష ఎప్పటిలోగా పూర్తవుతుంది, కొత్త ధరలు ఏ మేరకు తగ్గుతాయనే దానిపై ప్రభుత్వం ఇంకా ఎలాంటి ప్రకటన చేయలేదు.

# ఆర్టీఐ సమాచారం రావడానికి దశాబ్ద కాలం

**పీహెచ్‌డీ స్కాలర్‌కు ఎదురైన వింత అనుభవం**

**సామాన్యుడి చేతిలో వజ్రాయుధం సమాచారహక్కు చట్టం**

**అయినా ఇది సక్రమంగా అమలుకు నోచుకోవడం లేదు**

**కొందరు అధికారుల నిర్లక్ష్యం, సమాచారం అందజేతతో దరఖాస్తుదారులకు అన్యాయం జరుగుతోంది**

ప్రభుత్వ యంత్రాంగంలో పారదర్శకత, జవాబుదారీతనాలను ప్రోదిచేయడమే లక్ష్యంగా సమాచార హక్కు చట్టం పురుడు పోసుకుంది. మన దేశంలో సమాచార హక్కు చట్టం అక్టోబర్ 12, 2005 నుంచి అమలవుతోంది. పౌరులు సర్కార్ చర్యలు, నిర్ణయాలు, ఖర్చుల గురించి సమాచారం కోరవచ్చు. కొన్ని సున్నితమైన సంస్థలు (రక్షణ, నిఘా) మినహా దేశంలోని అన్ని ప్రభుత్వ సంస్థలకు ఆర్టీఐ చట్టం వర్తిస్తుంది. సమాచారాన్ని ఇవ్వడం సర్కార్ బాధ్యతయితే దాన్ని పొందడం పౌరుల హక్కు. ఇది ప్రభుత్వ పాలనలో బాధ్యతాయుత విధానానికి అవకాశాన్ని కల్పిస్తుంది.దీన్ని ఉపయోగించుకుని ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవడమేకాక అవినీతిని సైతం అరికట్టొచ్చు. పారదర్శకతను పెంపొందించే విషయంలో ప్రపంచంలోనే అత్యుత్తమమైనదిగా మన సమాచారం హక్కు చట్టం పేరుగాంచింది. సామాన్యుడి చేతిలో వజ్రాయుధంగా కీర్తి గడించింది. అయితే కొందరు అధికారుల నిర్లక్ష్యం వల్ల ఈ చట్టం నీరుగారిపోతోంది. పత్రాల్లోని సమాచారం ప్రజల ముందుకొస్తే తమ అవినీతి పీఠాలు కదిలిపోతాయన్న భయం కొందరిదైతే, సామాన్యుల ప్రశ్నలకు తాము సమాధానమిచ్చేది ఏమిటన్న అహంభావం మరికొందరిది! ఫలితంగా కోరిన సమాచారమివ్వడంలో కాలయాపనలు, కొర్రీలు వేస్తున్నారు. దీంతో బ్రహ్మాస్త్రంగా భావించే ఈ చట్ట సక్రమంగా అమలుకు నోచుకోవడం లేదు. తద్వారా సమాచారం అందజేతతో దరఖాస్తుదారులకు అన్యాయం జరుగుతోంది.సమాచారం హక్కు చట్టం సెక్షన్ 6 ద్వారా వివిధ శాఖలకు అందే దరఖాస్తులను ప్రజా సమాచార అధికారులు పట్టించుకోవడం లేదు. సెక్షన్ 7(1) ప్రకారం 30 రోజుల్లో సమాచారం ఇవ్వాలి. అయినా, నెలల తరబడి జాప్యం చేస్తున్నారు. ఏటా చట్టంపై శిక్షణ పొందుతున్న సమాచార అధికారులు, నిబంధనలను మాత్రం క్షేత్రస్థాయిలో తుంగలో తొక్కుతున్నారు. ఇందుకు సాక్ష్యాలు కోకొల్లలుగా ఉన్నాయి. తాజాగా ఓ రీసెర్చ్ స్కాలర్‌కు వింత అనుభవం ఎదురైంది. సమాచార హక్కు చట్టం ద్వారా 2015లో కోరిన సమాచారాన్ని ఏకంగా దశాబ్ద కాలం తర్వాత 2026లో వరుసగా రిజిస్టర్డ్, స్పీడ్ పోస్టుల ద్వారా అతనికి పంపడంతో ఒక్కసారిగా ఖంగుతిన్నాడు. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.వైఎస్సార్ కడప జిల్లాలోని యోగి వేమన విశ్వవిద్యాలయం (వైవీయూ) జర్నలిజం విభాగానికి చెందిన రీసెర్చ్ స్కాలర్ తుమ్మలూరు సురేశ్ బాబు 'ఇంప్లిమెంటేషన్ ఆఫ్ రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్-2005 ఏ స్టడీ ఇన్ కడప డిస్ట్రిక్ట్' అనే అంశంపై 2012లో పరిశోధన ప్రారంభించారు. తన పీహెచ్‌డీ రీసెర్చ్‌లో భాగంగా జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో సమాచార హక్కు చట్టం అమలు తీరుపై సమాచారం కోరుతూ 2015లో సెక్షన్ 6(1) కింద దరఖాస్తులు చేశారు.అప్పట్లో కొన్ని శాఖలు మాత్రమే స్పందించాయి. మెజారిటీ కార్యాలయాలు ఆ దరఖాస్తులను పట్టించుకోలేదు. దీంతో సురేశ్‌బాబు వివిధ మార్గాల్లో సేకరించిన సమాచారంతో తన పరిశోధనా గ్రంథాన్ని పూర్తి చేశారు. అనంతరం యూనివర్సిటీకి సమర్పించారు. 2017 సెప్టెంబర్ 5న యోగి వేమన విశ్వవిద్యాలయం (వైవీయూ) నుంచి అతను డాక్టరేట్ (పీహెచ్‌డీ)



కూడా అందుకున్నారు. కానీ ఇక్కడే ఊహించని వింత అనుభవం ఎదురైంది. అయితే అప్పుడు దరఖాస్తు చేసినప్పుడు సమాచారం ఇవ్వని 46 శాఖల అధికారులు ఇప్పుడు గత రెండు నెలల నుంచి సమాచారం తెలియజేస్తూ సురేశ్‌బాబుకు రిజిస్టర్డ్, స్పీడ్ పోస్టులు పంపుతున్నారు. దీంతో ఈ చట్టం అమలులో వివిధ ప్రభుత్వ శాఖల నిర్లక్ష్యానికి ఇది ఉదాహరణగా నిలిచింది.

# జగన్ కేసులపై సోమిరెడ్డి కీలక వ్యాఖ్యలు

**రోజంతా విచారణకు డిమాండ్**

**రోజువారీ విచారణకు ఈడీ పిటిషన్ వేయడం సరైనదేనని వ్యాఖ్య**

**డిశ్చార్జి పిటిషన్లతో జగన్ విచారణను ఆలస్యం చేస్తున్నారని ఆరోపణ**

**తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని రూ.43 వేల కోట్లు కూడగట్టారని విమర్శ**



వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై నమోదైన కేసుల్లో కేవలం రోజువారీ విచారణ మాత్రమే కాకుండా, రోజంతా విచారణ జరగాలని టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ కేసుల విచారణను వేగవంతం చేయాలని కోరుతూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడాన్ని ఆయన పూర్తిగా సమర్థించారు.ఈడీ పిటిషన్ వేయడం 100 శాతం సరైన చర్య అని, ఇది ఎప్పుడో జరగాల్సిందని సోమిరెడ్డి అన్నారు. ఇది దేశంలోనే అతిపెద్ద అవినీతి కేసు అని ఆయన అభివర్ణించారు. 2011లో సీబీఐ కేసులు నమోదు చేసి 15 ఏళ్లు గడుస్తున్నా ఇంతవరకు విచారణ ప్రారంభం కాకపోవడంపై ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు.తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ రూ.43 వేల కోట్లకు పైగా అక్రమాస్తులు కూడగట్టారని సోమిరెడ్డి ఆరోపించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావుపై నమోదైన కేసులు మూడేళ్లలోనే పూర్తయితే, జగన్ మాత్రం పదేళ్లుగా విచారణ నుంచి తప్పించుకుంటున్నారని విమర్శిం చారు. డిశ్చార్జి పిటిషన్ల పేరుతో కేసుల విచారణను అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. ఇప్పుడు ఈడీ హైకోర్టును ఆశ్రయిస్తే, జగన్ పత్రిక గొంతు చించుకోవడం హాస్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు.దా

# ‘క్రెడిట్ కార్డు బిల్లు’ మొత్తం చెల్లిస్తున్నారా

## మినిమమ్ డ్యూ కడుతున్నారా

## ఏది ఎక్కువ ప్రయోజనకరం

## మీ దగ్గర క్రెడిట్ కార్డ్ ఉందా

బిల్లు చెల్లింపు విషయంలో జాగ్రత్తగా ఉండాలంటున్న నిపుణులు

నేటి రోజుల్లో క్రెడిట్ కార్డుల వినియోగం బాగా పెరిగిపోయింది. నెలవారీ యుటిలిటీ బిల్లుల నుంచి షాపింగ్ వరకు ఎక్కువ మంది వీటినే వాడుతున్నారు. అయితే, కార్డును వాడటం ఎంత సులువో, నెలాఖరున వచ్చే బిల్లును అంతే తెలివిగా మేనేజ్ చేయడం ముఖ్యమంటున్నారు నిపుణులు. ఈ క్రమంలోనే చాలా మందికి కార్డును ఉపయోగించిన తర్వాత, గడువులోగా క్రెడిట్ కార్డ్ బిల్లు పూర్తిగా చెల్లించాలా లేదా మినిమన్ బిల్లు చెల్లిస్తే సరిపోతుందా అనే ప్రశ్న వస్తుంటుంది. మరి, ఇంతకీ కార్డు మొత్తం బిల్లు చెల్లిస్తే ఎలాంటి బెనిఫిట్స్ ఉంటాయి మినిమన్ బిల్లు కడితే ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది పాక్షిక చెల్లింపులతో కలిగే లాభనష్టాల గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాం.మీ క్రెడిట్ కార్డు బిల్లును గడువులోగా నెల నెలా పూర్తిగా కట్టడం వల్ల మీ క్రెడిట్ బ్యాలెన్స్ క్లియర్ అయిపోతుందంటున్నారు నిపుణులు. బకాయిలు ఉండవు కాబట్టి, వడ్డీ ఛార్జీలు, అదనపు ఛార్జీల బాధ నుంచి తప్పించుకోవచ్చంటున్నారు. మొత్తం బకాయిలు కట్టిన తర్వాత మీ నెలవారీ బడ్జెట్‌ను మరింత బాగా అర్థం చేసుకోవచ్చని చెబుతున్నారు. దీనివల్ల, వడ్డీ తలనొప్పి లేకుండా వచ్చే నెల చెల్లింపుల బడ్జెట్‌ను ప్లాన్ చేసుకోవడానికి వీలవుతుందంటున్నారు. దాంతో నెక్స్ట్ మంత్‌కు అదనపు ఆర్థిక ఒత్తిడి ఉండదు.మీ క్రెడిట్ కార్డు పూర్తి బిల్లును క్రమం తప్పకుండా చెల్లించడం మీ క్రెడిట్ స్కోర్‌పై సానుకూల ప్రభావాన్ని చూపుతుందంటున్నారు నిపుణులు. సకాలంలో బిల్లులు కట్టడం మంచి క్రెడిట్ హిస్టరీకి దోహదపడుతుందని చెబుతున్నారు. ఇది ఫ్యూచర్‌లో మీ లోన్ అర్హతను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా, క్రెడిట్ వినియోగ నిష్పత్తి తగ్గి ఉండడం కూడా స్కోరు పెంపుదలకు సానుకూలమేనని చెప్పొచ్చంటున్నారు.నెల నెలా మీ క్రెడిట్ కార్డు బ్యాలెన్స్‌ను క్లియర్ చేయడం బాధ్యతాయుతమైన ఆర్థిక అలవాట్లను పెంపొందిస్తుందంటున్నారు నిపుణులు. ప్రతి నెలా గడువులోగా బిల్లును కట్టేవారు ఖర్చుల విషయంలో ఆలోచనాత్మకంగా వ్యవహరిస్తారని చెబుతున్నారు. ఇది ఖర్చుల విషయంలో క్రమశిక్షణను అలవాటు చేస్తుందంటున్నారు. అందువల్ల, ప్రతి




బిల్లింగ్ సైకిల్‌లో మీ క్రెడిట్ కార్డ్ బ్యాలెన్స్‌ను పూర్తి చేయాలని మీరు టార్గెట్‌గా పెట్టుకోవాలని సూచిస్తున్నారు. మీరు బాధ్యతాయుతమైన కార్డుదారుడు అని బ్యాంకులకు చూపించడానికి ఇదే మంచి మార్గం అని చెబుతున్నారు.మీ క్రెడిట్ కార్డు మినిమమ్ బిల్లు కట్టి నెక్స్ట్ మంత్‌కు క్రెడిట్ బ్యాలెన్స్ కంటిన్యూ చెయడంలో ముఖ్యమైన ప్రతికూలత ఏంటంటే, మీరు చెల్లించాల్సిన వడ్డీ పెరుగుతూనే ఉంటుందంటున్నారు నిపుణులు. ఎందుకంటే క్రెడిట్ కార్డు వడ్డీ రేట్లు నార్మల్‌గా అధికంగా ఉంటాయి. మీరు బ్యాలెన్స్‌ను నెక్స్ట్ చెల్లింపు తేదీ వరకు తీసుకువెళితే, క్రెడిట్ కార్డు సంస్థ వడ్డీ(ఇూా=) వసూలు చేస్తుందని గుర్తుంచుకోవాలి. సగటు క్రెడిట్ కార్డు వడ్డీ రేటు సుమారు 17శాతం ఉంది. వార్షిక ఛార్జీలు లేని బిజినెస్ క్రెడిట్ కార్డులపై కూడా బ్యాలెన్స్‌ను పూర్తిగా కట్టకపోతే ఈ వడ్డీ ఛార్జీలు వారిపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయంటున్నారు.క్రెడిట్ కార్డుపై మినిమన్ బ్యాలెన్స్ మొత్తాన్ని కడితే, మీ క్రెడిట్ స్కోర్‌పై ప్రభావం పడదనేది ఒక అపోహ మాత్రమే అంటున్నారు నిపుణులు. క్రెడిట్ బ్యాలెన్స్ మీ క్రెడిట్ లిమిట్‌కు దగ్గరగా ఉన్నా లేదా దాన్ని దాటిపోయినా అది మీ క్రెడిట్ స్కోరుపై ప్రతికూల ప్రభావం చూపుతుందంటున్నారు. మీ క్రెడిట్ లిమిట్‌తో పోలిస్తే బ్యాలెన్స్ మొత్తం చాలా ఎక్కువగా ఉంటే, అది మీ క్రెడిట్ వినియోగ నిష్పత్తిని పెంచుతుందని గమనించాలి. ఈ నిష్పత్తి మీ క్రెడిట్ లిమిట్‌లో 30శాతం లోపు ఉండేలా చూసుకోవడం మంచిది. ఎక్కువ క్రెడిట్ వినియోగం, క్రెడిట్ సమాచార బ్యూరోల దృష్టిలో మిమ్మల్ని ఆర్థికంగా బాధ్యతారహితంగా కనిపించేలా చేస్తాయని గుర్తుంచుకోవాల ంటున్నారు.క్రెడిట్ కార్డు పేమెంట్స్ గురించి తెలుసుకునేటప్పుడు; పూర్తి బిల్లు చెల్లింపులు, మినిమమ్ బిల్లు చెల్లింపులే కాకుండా పాక్షికంగా బిల్లు చెల్లించడానికి అవకాశం ఉంటుందనే విషయాన్ని కూడా తెలుసుకోవాలంటున్నారు నిపుణులు. పాక్షిక చెల్లింపులంటే, మీరు పే చేయాల్సిన దానికంటే తక్కువ, మినిమమ్ చెల్లింపుల కంటే ఎక్కువ మొత్తాన్ని కట్టడం. పాక్షిక చెల్లింపుల టైమ్‌లో కొన్ని ఇబ్బందులున్నప్పటికీ, రివార్డులు వంటి బెనిఫిట్స్‌ను యథాతదంగా పొందవచ్చంటున్నారు. మీరు పాక్షిక చెల్లింపు చేసినప్పుడు, మీ క్రెడిట్ కార్డ్ కంపెనీ మిగిలిన బ్యాలెన్స్‌ను లెక్కించి, దాన్ని తదుపరి బిల్లింగ్ సైకిల్‌కు ట్రాన్స్‌ఫర్ చేస్తారు. పాక్షిక చెల్లింపు చేసినందుకు వారు ఎలాంటి అదనపు ఛార్జీలను విధించరు. అయితే, బకాయి మొత్తం పూర్తిగా తిరిగి కట్టే వరకు దానిపై వడ్డీ పెరుగుతుందనే విషయాన్ని గమనించాలంటున్నారు నిపుణులు.

# ఆర్బీఐ చర్యలు.. డాలర్‌పై భారీగా బలపడిన రూపాయి

## రూపాయి పతనాన్ని అడ్డుకునేందుకు ఆర్బీఐ కఠిన చర్యలు

## తాజా నిర్ణయాలతో డాలర్ మారకంలో భారీగా బలపడిన రూపాయి

## ఫారెక్స్ డెరివేటివ్ లావాదేవీలపై ఆంక్షలు, కొత్త రిజర్వ్ విధానం

## ప్రభుత్వ రంగ చమురు సంస్థలకు ప్రత్యేక డాలర్ విండో ఏర్పాటు



భారత కరెన్సీ రూపాయి పతనాన్ని అడ్డుకుని, మార్కెట్లో స్పెక్యులేషన్‌కు కళ్లెం వేసేందుకు ఆర్బీఐ తీసుకున్న తాజా చర్యలు వెంటనే సానుకూల ఫలితాలనిచ్చాయి. ఈరోజు ఫారెక్స్ మార్కెట్ ప్రారంభంలోనే అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ ఒక శాతానికి పైగా లాభపడి 95.76 వద్ద ట్రేడింగ్ మొదలుపెట్టింది. ఆఫ్‌షోర్ మార్కెట్లోనూ రూపాయి బలంగా పుంజుకుంది. 2013 తర్వాత రూపాయిని నిలబెట్టేందుకు ఆర్బీఐ తీసుకున్న అత్యంత కఠినమైన చర్యల్లో ఇవి కూడా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.రూపాయి మారకం విలువ రికార్డు స్థాయి కనిష్ఠమైన 97కు చేరువవుతుండటంతో ఆర్బీఐ రంగంలోకి దిగింది. శనివారం నాడు పలు కీలకమైన చర్యలను ప్రకటించింది. ప్రభుత్వ రంగ చమురు సంస్థల డాలర్ అవసరాలను తీర్చడం కోసం ఒక ప్రత్యేక విండోను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది. దీంతో పాటు ఫారెక్స్ డెరివేటివ్ లావాదేవీలపై కొత్త రిజర్వ్ నిబంధనను కూడా ప్రవేశపెట్టింది. అంతకుముందు గత బుధవారం వడ్డీ రేట్లను పెంచిన ఆర్బీఐ, అవసరమైతే మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకుంటామని సంకేతాలిచ్చింది.అక్టోబర్ ఆరంభంలో కూడా ఆర్బీఐ కొన్ని నియంత్రణ చర్యలు తీసుకుంది. అన్‌హెడ్జ్‌డ్ ఫారెక్స్ డెరివేటివ్ లావాదేవీల పరిమితిని 100 మిలియన్ డాలర్ల నుంచి 5 మిలియన్ డాలర్లకు భారీగా తగ్గించింది. దీంతో పాటు కొత్తగా ‘ఫారెన్ ఎక్స్ఛేంజ్ రిస్క్ రిజర్వ్’ (ఎఫ్ఈఆర్ఆర్) విధానాన్ని ప్రవేశపెట్టింది. దీని కింద 2 మిలియన్ డాలర్లకు మించిన ఫారెక్స్ డెరివేటివ్ కాంట్రాక్టులపై, కాంట్రాక్ట్ విలువలో 20% మొత్తాన్ని నగదు రూపంలో ఆర్‌బీఐ వద్ద రిజర్వ్‌గా ఉంచాలని అధీకృత డీలర్లను ఆదేశించింది. రద్దు చేసిన డెరివేటివ్ కాంట్రాక్టులను మళ్లీ రీబుక్ చేయడానికి వీల్లేదని స్పష్టం చేసింది. అయితే, మెచ్యూరిటీ సమయంలో కాంట్రాక్టులను రోలోవర్ చేసుకునేందుకు అనుమతి ఇచ్చింది.రూపాయి విలువను కాపాడేందుకు ఆర్బీఐ వరుసగా ఇన్ని చర్యలు తీసుకోవలసి రావడం, పరిస్థితి తీవ్రతను సూచిస్తోందని సోషియేట్ జనరల్ సంస్థకు చెందిన ఎమర్జింగ్ ఆసియా స్ట్రాటజిస్ట్ గాల్విన్ చియా అభిప్రాయపడినట్లు ‘ఎన్డీటీవీ ప్రాఫిట్’ నివేదించింది. మొత్తం మీద రూపాయి విలువ 97 స్థాయిని దాటకుండా చూసేందుకు ఆర్బీఐ కఠినంగా వ్యవహరిస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ చర్యలతో మార్కెట్లో క్రమశిక్షణ పెరిగి, పారదర్శక వాతావరణం ఏర్పడుతుందని ఆర్బీఐ భావిస్తోంది.

# పండగ సేల్‌కు అదిరిపోయే ఆరంభం

## రెండ్రోజుల్లోనే రూ. 24,000 కోట్ల వ్యాపారం!

## స్మార్ట్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్స్‌పై కస్టమర్ల ఆసక్తి

## మొత్తం అమ్మకాల్లో స్మార్ట్‌ఫోన్లదే అగ్రస్థానం

## రెండో స్థానంలో నిలిచిన కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్

## టైర్-2 నగరాల్లోనూ ఫ్యాషన్ ఉత్పత్తులకు భారీ డిమాండ్

## కొనుగోళ్లతో పండగ కళ



భారత్‌లో పండగ సీజన్ షాపింగ్ సందడి మొదలైంది. ప్రముఖ ఈ-కామర్స్ వేదికలు ఫెస్టివల్ సేల్స్‌కు అదిరిపోయే ఆరంభాన్ని అందుకున్నాయి. సేల్ ప్రారంభమైన తొలి రెండు రోజుల్లోనే సుమారు రూ. 24,000 కోట్ల విలువైన అమ్మకాలు జరిగినట్లు రెడ్‌సీర్ స్ట్రాటజీ కన్సల్టెంట్స్ నివేదిక వెల్లడించింది. స్మార్ట్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలు, ఫ్యాషన్ ఉత్పత్తుల కొనుగోళ్లకు వినియోగదారులు భారీగా ఆసక్తి చూపారు.రెడ్‌సీర్ నివేదిక ప్రకారం, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో, అజియో వంటి ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు తొలి రెండ్రోజుల్లో 2.5 బిలియన్ డాలర్లకు పైగా (సుమారు రూ. 24,200 కోట్లు) స్థూల సరుకుల విలువను నమోదు చేశాయి. ఈ రెండు రోజుల్లో దేశవ్యాప్తంగా సుమారు 6 నుంచి 6.5 కోట్ల మంది వినియోగదారులు షాపింగ్ చేయగా, 8 నుంచి 9 కోట్ల ఆర్డర్లు పెట్టినట్లు అంచనా. ఈ అమ్మకాల విలువ సాధారణ రోజువారీ వ్యాపారంతో పోలిస్తే దాదాపు ఆరు రెట్లు అధికం కావడం గమనార్హం.మొత్తం అమ్మకాల్లో స్మార్ట్‌ఫోన్లదే సింహభాగం. మొత్తం జీఎంవీలో 38 నుంచి 40 శాతం వాటాతో ఇవి అగ్రస్థానంలో నిలిచాయి. వీటి విలువ సుమారు రూ. 9,100 కోట్ల నుంచి రూ. 9,600 కోట్ల వరకు ఉంటుందని అంచనా. స్మార్ట్‌ఫోన్ల తర్వాత కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ రెండో అతిపెద్ద విభాగంగా నిలిచింది. మొత్తం అమ్మకాల్లో ఈ విభాగం 25-27 శాతం వాటాను (రూ. 6,000-6,500 కోట్లు) సొంతం చేసుకుంది. ముఖ్యంగా టెలివిజన్లు, రిఫ్రిజిరేటర్లు, ఏసీల వంటి పెద్ద ఉపకరణాల అమ్మకాలు జోరుగా సాగాయి. టీవీల విభాగంలో టీసీఎల్, ఎల్జీ, శాంసంగ్, షావోమి వంటి బ్రాండ్లకు చెందిన 55-అంగుళాల మోడళ్లకు అధిక డిమాండ్ కనిపించింది.మరోవైపు, ఫ్యాషన్ ఉత్పత్తుల అమ్మకాలు కూడా గణనీయమైన వృద్ధిని కనబరిచాయి. మొత్తం అమ్మకాల్లో 15-18 శాతం వాటాతో (రూ. 3,630-4,350 కోట్లు) ఈ విభాగం నిలిచింది. ముఖ్యంగా టైర్-2, చిన్న పట్టణాల్లో పండగ దుస్తులకు డిమాండ్ పెరగడంతో, సాధారణ రోజులతో పోలిస్తే అమ్మకాలు మూడు నుంచి ఐదు రెట్లు అధికంగా నమోదయ్యాయి. భవిష్యత్తులో ధరలు పెరుగుతాయనే అంచనాలతో వినియోగదారులు ఈ సేల్‌లో కొనుగోళ్లకు మొగ్గుచూపినట్లు నివేదిక విశ్లేషించింది.

# రూపాయి పతనానికి చెక్ పెట్టేందుకు ఆర్‌బీఐ కీలక చర్యలు

రూపాయి విలువ పడిపోకుండా చూసేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కీలక చర్యలు చేపట్టింది. ప్రభుత్వ రంగానికి చెందిన మూడు చమురు కంపెనీలకు అవసరమైన డాలర్లను అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ నెల 12 నుంచి తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఈ సదుపాయం అందుబాటులో ఉంటుంది.ఇండియన్ ఆయిల్, హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం కంపెనీలకు రోజూ డాలర్లు అవసరమవుతాయి. విదేశాల నుంచి ముడి చమురు కొనాలంటే డాలర్లలోనే చెల్లింపులు చేయాలి. అందుకే ఈ మూడు కంపెనీలకు అవసరమైన డాలర్లను ప్రత్యేక ఏర్పాట్ల ద్వారా అందించాలని ఆర్‌బీఐ నిర్ణయించింది.మరోవైపు, డాలర్ల కొనుగోలు, అమ్మకాలకు సంబంధించిన లావాదేవీలపైనా ఆర్‌బీఐ కొన్ని ఆంక్షలు విధించింది. డాలర్ విలువలో వచ్చే మార్పుల వల్ల నష్టాలు రాకుండా చేసుకునేందుకు చేసే ఒప్పందాల విషయంలో ఈ నిబంధనలు వర్తిస్తాయి. ఒకే లావాదేవీకి సంబంధించి వేర్వేరు బ్యాంకుల ద్వారా రక్షణ పొందే ప్రయత్నాలను నియంత్రించనుంది. అలాగే, అసలు వ్యాపార అవసరం లేకుండా చేసే కొన్ని లావాదేవీల పరిమితిని కూడా తగ్గించింది.



# మన దేశంలో టాప్ 10 శాతం సంపన్నుల కంటే ఆ దేశాల్లో పేదలే రిచ్ అట!

## భారత్‌లో దిగువ 10 శాతం ప్రజల రోజువారీ వినియోగ స్థాయి 3 డాలర్లు

## భారత్‌లో ఎగువ 10 శాతం ప్రజల రోజువారీ స్థాయి 10 డాలర్లు

## అమెరికాలో దిగువ 10 శాతం ప్రజల స్థాయి 25 డాలర్లు, కెనడాలో 31 డాలర్లు

## దేశవ్యాప్తంగా ఆదాయాలు, ఉత్పాదకత పెరగాలని నిపుణులు సూచన



ఒక దేశంలో అత్యంత పేదలుగా ఉన్నవారి ఆదాయం.. మరో దేశంలో అత్యంత సంపన్నులుగా ఉన్నవారి ఆదాయం కంటే ఎక్కువగా ఉంటే వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా.. ప్రపంచ బ్యాంకు గణాంకాలు ఇదే విషయాన్ని వెల్లడిస్తున్నాయి. అమెరికా, కెనడా, జర్మనీ వంటి సంపన్న దేశాల్లో దిగువ 10 శాతం ప్రజల ఆదాయ స్థాయి.. భారత్‌లో ఎగువ 10 శాతం ప్రజల స్థాయిని మించిపోయింది. దేశాల మధ్య జీవన ప్రమాణాల్లో ఉన్న వ్యత్యాసాన్ని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచ బ్యాంకు 2026 పేదరికం, అసమానతల గణాంకాల ప్రకారం.. భారత్‌లో దిగువ 10 శాతం ప్రజల రోజువారీ ఆదాయం లేదా వినియోగ స్థాయి ఒక్కో వ్యక్తికి సుమారు 3 డాలర్లు. అదే ఎగువ 10 శాతం ప్రజల విషయంలో ఈ స్థాయి రోజుకు 10 డాలర్లుగా ఉంది. భారత ఆర్థిక సర్వే ప్రకారం.. నెలకు రూ.80 వేల ఆదాయం ఉన్న వ్యక్తి కూడా దేశంలోని అత్యధిక ఆదాయం పొందుతున్న 10 శాతం మందిలో ఉంటారు. అమెరికాలో దిగువ 10 శాతం ప్రజల రోజువారీ ఆదాయం లేదా వినియోగ స్థాయి 25 డాలర్లు. కెనడాలో 31 డాలర్లు కాగా.. జర్మనీ, ఆస్ట్రేలియాలో 28 డాలర్లుగా ఉంది. అంటే భారత్‌లో అత్యధిక ఆదాయం పొందుతున్న వర్గం స్థాయి కంటే.. ఈ దేశాల్లో దిగువ ఆదాయ వర్గాల స్థాయి కూడా ఎక్కువగా ఉందన్నమాట. అయితే ఇవి దేశాల మధ్య జీవన వ్యయాల తేడాలను సర్దుబాటు చేసిన గణాంకాలు. పేదరికాన్ని తగ్గించడం మాత్రమే సరిపోదని ఆర్థికాభివృద్ధి నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దేశవ్యాప్తంగా ఆదాయాలు, ఉత్పాదకత పెరగాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు. కొత్త ఆలోచనలకు అవకాశాలు కల్పించడం, వ్యాపారాల విస్తరణకు అడ్డంకులు తగ్గించడం, మెరుగైన వేతనాలతో ఉద్యోగాలు పెంచడం కీలకమని పేర్కొంటున్నారు. అప్పుడే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడి.. సంపన్న దేశాలతో ఉన్న అంతరం తగ్గే అవకాశం ఉంటుంది.

# గోల్డ్ లోన్ - పర్సనల్ లోన్ వడ్డీ దేనిలో తక్కువ

## రెండింటిలో ఏది మంచి ఎంపిక

## అత్యవసర సమయాల్లో ఏ లోన్ తీసుకోవడం సేఫ్

## ఏది ఎక్కువ ప్రయోజనకరమో వివరిస్తున్న నిపుణులు!



ఆర్థిక అత్యవసరాలు ఎప్పుడు, ఎలా వస్తాయో ఎవరూ ఊహించలేరు. అలాంటి టైమ్‌లో సమయానికి ఇంట్లో డబ్బు లేకపోతే రుణమే దిక్కు. ఈ క్రమంలోనే కొందరు తమ వద్ద బంగారు ఆభరణాలు ఉంటే అవి బ్యాంకులు లేదా రుణ సంస్థల్లో తాకట్టు పెట్టి లోన్ తీసుకుంటుంటారు. మరికొందరేమో పర్సనల్ లోన్స్ తీసుకోవడం చేస్తుంటారు. అయితే, ఈ రెండు రకాల లోన్స్ మన ఆర్థిక అవసరాలను తీర్చుతున్నప్పటికీ వడ్డీ రేట్లలో తేడాలుంటాయి. దాంతో చాలా మందికి గోల్డ్ లోన్, పర్సనల్ లోన్ విషయంలో రకరకాల సందేహాలు వస్తుంటాయి. ఇంతకీ, ఎప్పుడైనా లోన్ తీసుకోవాల్సి వస్తే ఈ రెండింటిలో ఏది ఎంచుకుంటే బెటర్ ఈజీగా లభించే రుణం ఏది దేనిలో తక్కువ వడ్డీ రేటు ఉంటుంది అనే వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.గోల్డ్ లోన్ రావాలంటే మీ వద్ద బంగారం ఉంటే చాలు. దాన్ని బ్యాంకు లేదా రుణ సంస్థల్లో తాకట్టు పెట్టి తక్షణమే లోన్ తీసుకోవచ్చంటున్నారు నిపుణులు. తక్కువ క్రెడిట్ హిస్టరీ ఉన్నవారికి, నెలవారీ శాలరీ లేని వ్యక్తులకు ఈ లోన్స్ మంచిగా ఉపయోగపడతాయంటున్నారు. అలాగే, తనఖా పెట్టిన గోల్డ్ కూడా సేఫ్‌గా ఉంటుంది. ఈ రుణాలపై వడ్డీ రేట్లు కూడా తక్కువగానే ఉంటాయని చెబుతున్నారు. పైగా డాక్యుమెంటేషన్ ప్రక్రియ పెద్దగా ఉండదంటున్నారు.అయితే, గోల్డ్ లోన్ విషయంలో చెల్లించాల్సిన కాల పరిమితి తక్కువగా ఉంటుంది. బంగారం రేటు తగ్గినప్పుడు తీసుకున్నట్లయితే లోన్ మొత్తం కూడా తగ్గిపోయే ఛాన్స్ ఉంటుంది. ఒకవేళ అప్పటికే లోన్ తీసుకుని ఉండి, బంగారం విలువ గణనీయంగా పడిపోతే, అలాంటి టైమ్‌లో మిగిలిన బకాయిలు చెల్లించాలని రుణదాతలు కోరే ఛాన్స్ ఉంటుందంటున్నారు నిపుణులు. అంతేకాదు, సకాలంలో లోన్ కట్టకపోతే తాకట్టులో ఉన్న బంగారాన్ని కోల్పోవాల్సి వస్తుందని చెబుతున్నారు.బంగారు రుణాలతో పోలిస్తే పర్సనల్ లోన్స్ రిస్క్‌తో కూడుకున్నవంటున్నారు నిపుణులు. ఇందులో వడ్డీ రేట్లు ఎక్కువగా ఉంటాయి. ఈ లోన్స్ పొందడానికి దాదాపు 1 నుంచి 5 రోజులు లేదా అంతకంటే ఎక్కువ రోజుల టైమ్ పట్టవచ్చని చెబుతున్నారు. లోన్‌కి సంబంధించిన డాక్యుమెంటేషన్ ప్రాసెస్ కూడా ఎక్కువే ఉంటుంది. ముఖ్యంగా పర్సనల్ లోన్స్ ఈజీగా లభించాలంటే క్రెడిట్ ప్రొఫైల్ మెరుగ్గా ఉండాలంటున్నారు ఆర్థిక నిపుణులు. రుణదాతల ప్రమాణాలకు అనుగుణంగా క్రెడిట్ స్కోర్ లేనట్లయితే పర్సనల్ లోన్స్ పొందడం కష్టం కావొచ్చంటున్నారు. ఈ లోన్స్ కోసం రుణగ్రహీతలు ఎలాంటి హామీ ఇవ్వాల్సిన అవసరం ఉండదు. ఇక్కడ తీసుకున్న రుణం చెల్లించడానికి ఎక్కువ కాలపరిమితి ఉంటుంది కాబట్టి నెలవారీ జువీ× తక్కువగా ఉంటుంది. సిబిల్ స్కోర్ మెరుగ్గా ఉన్నవారికి ఈ రుణాలు ఉపయోగకరమంటున్నారు.ఆర్థిక అవసరాల కోసం తక్కువ వడ్డీతో తక్షణమే లోన్ కావాలంటే గోల్డ్‌లోన్ బెస్ట్ ఆప్షన్ అంటున్నారు నిపుణులు. అయితే, మీకు ఎంత లోన్ కావాలో దానికంటే ఎక్కువ విలువైన బంగారాన్ని తాకట్టు పెట్టాల్సి ఉంటుందని గుర్తుంచుకోవాలి. ఒకవేళ మీకు మెరుగైన క్రెడిట్ స్కోరు ఉంటే గోల్డ్ లోన్ కంటే తక్కువ వడ్డీకే పర్సనల్ లోన్ లభించే అవకాశాలు ఉంటాయని చెబుతున్నారు. అంతేకాదు, కొన్ని బ్యాంకులు ప్రీఅప్రూవ్డ్ లోన్స్ కూడా అందిస్తుంటాయంటున్నారు.




## గ్యాంగ్‌స్టర్ మోడ్‌లోకి నాని.. సుజీత్ దర్శకత్వంలో 'బ్లడీ రోమియో' షూటింగ్ షురూ!

నేచురల్ స్టార్ నాని వరుస హిట్‌లతో దూసుకుపోతూనే మరోవైపు తన ప్రయోగాత్మక చిత్రాలతో టాలీవుడ్‌లో కొత్త ట్రెండ్ సృష్టిస్తున్నారు. ఇటీవలే ఆయన నటించిన 'ది ప్యారడైజ్' సినిమా నాని కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించి సరికొత్త రికార్డులను సృష్టించింది. ఈ భారీ విజయం అందించిన జోరును ఏమాత్రం తగ్గించకుండా, నాని తన తదుపరి ప్రాజెక్ట్ కోసం వేగంగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యువ దర్శకుడు సుజీత్ దర్శకత్వంలో నాని ఒక క్రేజీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు సిద్ధమయ్యారు. "బ్లడీ రోమియో" అనే ఆసక్తికరమైన టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంపై ఇప్పటికే సినీ వర్గాల్లో మరియు ప్రేక్షకులలో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో నాని ఇప్పటివరకు చూడని సరికొత్త మాస్ మరియు గ్యాంగ్‌స్టర్ లుక్‌లో కనిపించబోతున్నట్లు సమాచారం. కేవలం యాక్షన్ హీరోగానే కాకుండా, ఒక వైవిధ్యమైన చెఫ్ పాత్రలోనూ, అలాగే మరోవైపు పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్‌గానూ ఆయన ద్విపాత్రాభినయం లేదా విభిన్న షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌లో అదరగొట్టనున్నారని ఫిల్మ్‌నగర్ వర్గాల టాక్. ఈ సినిమా కోసం మేకర్స్ ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయగా, అక్టోబర్ 16 లేదా 17 నుంచి ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ సెట్స్‌లోకి అడుగుపెట్టనుంది. తొలి షెడ్యూల్‌లోనే కొన్ని కీలకమైన యాక్షన్ సన్నివేశాలను తెరకెక్కించేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది.

## ఒక్కో సినిమాకు రూ.8 కోట్లు తీసుకుంటున్నానా .. ప్రచారాలపై శ్రీనిధి శెట్టి క్లారిటీ..!



సినిమా ఇండస్ట్రీలో ఒక భారీ విజయం అందుకున్న తర్వాత హీరోలు, హీరోయిన్ల పారితోషికాలపై రకరకాల వార్తలు ప్రచారంలోకి రావడం సహజం. ముఖ్యంగా పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న నటీనటుల రెమ్యునరేషన్లపై అభిమానుల్లో ఆసక్తి ఎక్కువగా ఉంటుంది. తాజాగా 'కేజీఎఫ్' సినిమాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు సంపాదించుకున్న కన్నడ నటి శ్రీనిధి శెట్టి పారితోషికంపై ఇలాంటి ప్రచారమే తెరపైకి వచ్చింది. ఆమె ఒక్కో సినిమాకు రూ. 7 కోట్ల నుంచి రూ. 8 కోట్ల వరకు తీసుకుంటున్నారంటూ వార్తలు చక్కర్లు కొట్టాయి. తాజాగా ఈ ప్రచారంపై స్పందించిన శ్రీనిధి శెట్టి అసలు విషయాన్ని వెల్లడించారు. శ్రీనిధి శెట్టి ఒక్కో సినిమాకు భారీ మొత్తంలో పారితోషికం డిమాండ్ చేస్తున్నారంటూ వస్తున్న వార్తలను ఆమె ఖండించారు. ఇప్పటివరకు తాను చేసిన సినిమాల సంఖ్యను పరిశీలిస్తే ఇంత భారీ పారితోషికం గురించి జరుగుతున్న ప్రచారం ఆశ్చర్యంగా ఉందని ఆమె పేర్కొన్నారు. కేవలం పుకార్ల ఆధారంగా ఇలాంటి వార్తలను నమ్మవద్దని సూచించారు. సినిమాలను ఎంపిక చేసుకునేటప్పుడు పారితోషికానికే ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఆమె స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. తనకు నచ్చిన కథ, అందులో తన పాత్రకు ఉన్న ప్రాధాన్యం, సినిమా నాణ్యత వంటి అంశాలనే ప్రధానంగా పరిగణనలోకి తీసుకుంటానని వెల్లడించారు. 'కేజీఎఫ్' చిత్రాలతో భారీ విజయాన్ని అందుకున్న తర్వాత వరుసగా ఎక్కువ సినిమాలు చేసుకుంటూ వెళ్లే అవకాశం ఉన్నప్పటికీ, తాను అలా చేయలేదని శ్రీనిధి శెట్టి అభిప్రాయపడింది. డబ్బు సంపాదించడమే లక్ష్యమైతే ఆ సినిమా విజయాన్ని ఆసరాగా చేసుకుని అనేక ప్రాజెక్టులకు అంగీకరించి ఉండేదాన్నని పేర్కొంది.

## ఇతరుల జీవితాలపై కామెంట్స్ చేయడానికి మీరెవరు.. మృణాల్ ఠాకూర్ సీరియస్



సినీ తారల వ్యక్తిగత జీవితాలు, దుస్తులు, రూపురేఖలపై సామాజిక మాధ్యమాల్లో విమర్శలు చేయడం ఈ మధ్యకాలంలో ఎక్కువైంది. ముఖ్యంగా హీరోయిన్లు ఎదుర్కొంటున్న బాడీ షేమింగ్, ఆన్‌లైన్ ట్రోలింగ్‌పై పలువురు సినీ ప్రముఖులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా బాలీవుడ్ నటి, 'సీతారామం' ఫేమ్ మృణాల్ ఠాకూర్ కూడా ఇదే అంశంపై ఘాటుగా స్పందించారు. కత్రినా కైఫ్, కృతి సనన్‌లను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న విమర్శలను తప్పుబడుతూ, ఇతరుల వ్యక్తిగత ఎంపికలను గౌరవించాలని హితవు పలికారు.తన తాజా చిత్రం 'పూజా మేరీ జాన్' ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మృణాల్ ఠాకూర్ ఆన్‌లైన్ ట్రోలింగ్ గురించి మాట్లాడారు. ప్రతి ఒక్కరికీ తమ జీవితాన్ని తమకు నచ్చిన విధంగా గడిపే హక్కు ఉంటుందని, ఇతరుల వ్యక్తిగత నిర్ణయాలను విమర్శించే అధికారం ఎవరికీ లేదని ఆమె అభిప్రాయపడ్డారు. కత్రినా కైఫ్, కృతి సనన్ వంటి నటీమణులు సినిమా రంగానికి ఎంతో సేవ చేశారని, అంతర్జాతీయ స్థాయిలోనూ గుర్తింపు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. వారి విజయాలను, కష్టాన్ని మరిచిపోయి చిన్న చిన్న విషయాలపై విమర్శలు చేయడం సరికాదని అన్నారు. ప్రతి అంశంలోనూ ఇతరులను తప్పుపట్టడం మానుకోవాలని, సోషల్ మీడియాలో కొందరి ప్రవర్తన చూస్తుంటే జనాలకు పిచ్చి పట్టినట్టుగా అనిపిస్తోందని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇటీవల కత్రినా కైఫ్ ఓ వేడుకలో పాల్గొన్న ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఆ ఫొటోల్లో ఆమె శారీరక రూపురేఖలపై కొందరు నెటిజన్లు అనుచిత వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా తల్లి అయిన తర్వాత శరీరంలో సహజంగా వచ్చే మార్పులను కూడా కొందరు విమర్శించడంపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఒక మహిళ శరీరంలో వచ్చే మార్పుల ఆధారంగా ఆమెను అంచనా వేయడం, బహిరంగంగా అవమానించడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు ఈ ఘటనతో మరోసారి తెరపైకి వచ్చాయి. మరోవైపు, నటి కృతి సనన్ కూడా ఓ ప్రకటనలో ధరించిన దుస్తుల కారణంగా విమర్శలు ఎదుర్కొన్నారు. రక్షాబంధన్ సందర్భంగా విడుదలైన ఓ నగల ప్రకటనలో ఆమె ధరించిన దుస్తులపై కొందరు నెటిజన్లు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఆ దుస్తులు పండుగ సందర్భానికి తగినవి కావంటూ విమర్శలు రావడంతో ఈ అంశం చర్చనీయాంశమైంది. ఈ వివాదం నేపథ్యంలో సదరు ప్రకటనను తొలగించారు.. తన ఉద్దేశం ఎవరి మనోభావాలను దెబ్బతీయడం కాదని కృతి సనన్ వివరణ ఇచ్చింది. కాగా, సామాజిక మాధ్యమాల్లో మహిళలతో పాటు పురుషులు కూడా ఇలాంటి విమర్శలను ఎదుర్కొంటున్నారని మృణాల్ ఠాకూర్ అభిప్రాయపడ్డారు. అయితే మహిళల దుస్తులు, శరీరాకృతి, వ్యక్తిగత నిర్ణయాలపై తరచూ అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం ఆందోళన కలిగిస్తుంది.



## ఢిల్లీ హైకోర్టులో విజయ్ దేవరకొండకు ఊరట.. వ్యక్తిగత హక్కులకు రక్షణ కల్పిస్తూ కోర్టు తీర్పు

నటుడు విజయ్ దేవరకొండకు ఢిల్లీ హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఆయన అనుమతి లేకుండా పేరు, ఫొటోలు, గొంతు మరియు ఇతర వ్యక్తిగత హక్కులను (ప్రవతీంశీఅఖశ్రీ్‌ఱ =అస్త్రష్ట్రం) అనధికారికంగా ఇతరులు వాడకుండా ఢిల్లీ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×), డీప్‌ఫేక్స్ మరియు ఫేస్-మార్ఫింగ్ టెక్నాలజీలను ఉపయోగించి ఆయనను అశ్లీల లేదా అసభ్యకర రీతిలో చిత్రీకరిస్తున్న కంటెంట్‌పై కోర్టు తీవ్రంగా స్పందించింది. న్యాయమూర్తి జస్టిస్ వికాస్ మహాజన్ ఈ ఆదేశాలు జారీ చేస్తూ.. మెటా (వీమ్ఖ), గూగుల్ ఎక్స్ (శ) వంటి సోషల్ మీడియా సంస్థలు నటుడు గుర్తించిన అక్రమ కంటెంట్, వీడియోలు, రీల్స్, పోస్టులు మరియు అకౌంట్‌లను వెంటనే తొలగించాలని ఆదేశించారు. అలాగే, ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్‌లు సంబంధిత లింక్‌లను 72 గంటల్లోగా టేకడౌన్ చేయాలని స్పష్టం చేశారు. విజయ్ దేవరకొండ తన పేరు (విజయ్ దేవరకొండ, విజయ్ సాయి దేవరకొండ), 'ఎ�ణ' అనే ఇనిషియల్స్, సిగ్నేచర్లు, వాయిస్ రికార్డింగ్‌లు, ఫ్యాషన్ స్టైల్, సినిమా స్టిల్స్ వంటి వాటిని వాణిజ్యపరంగా ఎవరూ దుర్వినియోగం చేయకుండా రక్షణ కోరుతూ కోర్టును ఆశ్రయించారు. అయితే, ఆయనకు ఎంతో ఇష్టమైన "రౌడీ" (=శీషుఎ) అనే పేరును కేవలం ఒంటరిగా వాడడంపై మాత్రం కోర్టు ఎక్స్-పార్టీ ఇంజంక్షన్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఆ పేరు ఆయనకు మాత్రమే ప్రత్యేకంగా చెందుతుందని నిరూపించే తగిన సాక్ష్యాధారాలు అవసరమని కోర్టు పేర్కొంది. అదే సమయంలో, "రౌడీ" అనే పదాన్ని విజయ్ ఏఐ లేదా మార్ఫ్ ఇమేజ్‌లతో కలిపి వాడితే మాత్రం అది ఆయన వ్యక్తిగత హక్కుల ఉల్లంఘన కిందకే వస్తుందని స్పష్టం చేసింది. ఈ కేసు విచారణను డిసెంబర్ 3కి మరియు తదుపరి విచారణను ఫిబ్రవరికి వాయిదా వేస్తూ, ప్రతివాదులు నాలుగు వారాల్లోగా సమాధానం ఇవ్వాలని కోర్టు ఆదేశించింది.



## రూ.2 కోట్ల బడ్జెట్‌తో సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.50 కోట్ల వసూళ్లు..

**'ప్రేమద ఊరాలి' సంచలనం**

సినిమా బాగుంటే ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారనే మాటను మరోసారి నిజం చేస్తోంది కన్నడ చిత్రం 'ప్రేమద ఊరాలి'. విడుదలకు ముందు పెద్దగా అంచనాలు లేకుండా థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా ఇప్పుడు బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తోంది. భారీ ప్రచారం, స్టార్ హీరోలు, భారీ బడ్జెట్ లేకుండానే కేవలం కంటెంట్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ వసూళ్లలో దూసుకుపోతోంది. కేవలం రూ. 2 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం త్వరలోనే కర్ణాటకలో రూ. 50 కోట్ల వసూళ్ల మార్కును అందుకోనుందని ట్రేడ్ వర్గాల అంచనా. 'ప్రేమద ఊరాలి' సినిమా విడుదలైన తొలిరోజుల్లో బాక్సాఫీస్ వద్ద పెద్దగా ప్రభావం చూపలేకపోయింది. ప్రేక్షకుల్లో ఈ సినిమాపై భారీ అంచనాలు లేకపోవడంతో మొదట్లో వసూళ్లు కూడా నెమ్మదిగానే సాగాయి. అయితే సినిమా చూసిన ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. మౌత్ టాక్ బలపడటంతో రోజురోజుకూ థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య పెరిగింది. ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకులు ఈ సినిమాకు అండగా నిలుస్తుండటం విశేషం. కథలోని భావోద్వేగాలు, కుటుంబ సంబంధాల చుట్టూ సాగే సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. దీంతో తొలి రోజుల్లో నెమ్మదిగా సాగిన వసూళ్లు క్రమంగా పుంజుకుని ఇప్పుడు భారీ స్థాయికి చేరుకుంటున్నాయి. 'ప్రేమద ఊరాలి' ఒక సాధారణమైన కథను గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కించిన చిత్రం. కుటుంబ సంబంధాలు, మనుషుల మధ్య అనుబంధాలు, భావోద్వేగాలకు ఇందులో ప్రాధాన్యం ఇచ్చారు. భారీ యాక్షన్ సన్నివేశాలు లేదా అద్భుతమైన విజువల్ హంగుల కంటే కథలోని సహజత్వం, పాత్రల మధ్య భావోద్వేగాలే సినిమాకు ప్రధాన బలంగా నిలిచినట్లు తెలుస్తోంది. ప్రేక్షకులను ఆకట్టుకోవడానికి భారీ బడ్జెట్ తప్పనిసరి కాదని, మంచి కథతోనూ విజయాన్ని అందుకోవచ్చని ఈ సినిమా నిరూపిస్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా కుటుంబమంతా కలిసి చూసే సినిమాలకు ప్రేక్షకుల ఆదరణ ఎలా ఉంటుందో 'ప్రేమద ఊరాలి' విజయ ప్రయాణం మరోసారి చాటిచెబుతోంది. ఈ సినిమా వసూళ్ల గురించి చర్చ జరుగుతున్న సమయంలో అందరినీ ఆశ్చర్యపరుస్తున్న విషయం దాని నిర్మాణ వ్యయం. 'ప్రేమద ఊరాలి' కేవలం రూ. 2 కోట్ల బడ్జెట్‌తో రూపొందినట్లు సమాచారం. అలాంటి చిన్న బడ్జెట్ చిత్రానికి రూ. 50 కోట్ల వసూళ్లు సాధించే స్థాయిలో ఆదరణ లభించడం విశేషంగా మారింది.

PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040